

# నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com




హైదరాబాద్ | శనివారం 17-4-2021 | RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 213 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## సాగర్ ఉపఎన్నిక భద్రతా ఏర్పాట్లపై డీఐజీ రంగనాథ్ సమీక్ష

నల్లగొండ, ఏప్రిల్ 16:: జిల్లాలోని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఉపఎన్నిక పోలింగ్ రేపు జరగనుంది.

ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై డీఐజీ ఏ.వి.రంగనాథ్ శుక్రవారం పోలీసు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను సిబ్బందికి వివరించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నర్మద, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. నెల రోజులకుపైగా హోరెత్తిన నాగార్జునసాగర్ ఉప ఎన్నికల ప్రచారానికి నిన్న సాయంత్రం తెరపడిన సంగతి తెలిసిందే.

## పవన్ కల్యాణ్‌కు కరోనా పాజిటివ్

అమరావతి, ఏప్రిల్ 16:: తెలుగు రాష్ట్రాల్లో కరోనా స్వైరవిహారం చేస్తున్నది. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు వైరస్ బారినపడుతున్నారు. తాజాగా ఇవాళ జనసేన అధినేత, సినీ హీరో పవన్ కల్యాణ్‌కు కరోనా బారినపడ్డారు. దీంతో హైదరాబాద్‌లోని తన వ్యవసాయ క్షేత్రంలో ఆయన చికిత్స తీసుకుంటున్నారు. అపోలో దవాఖాన వైద్యుల బృందం ఆయన ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నది. ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పవన్ తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే అభిమానుల ముందుకు వస్తానని ఆయన పేర్కొన్నారు.

తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఈ నెల 3న బీజేపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి రత్నప్రభకు మద్దతుగా నిర్వహించిన పాదయాత్ర, బహిరంగ సభలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అక్కడి నుంచి రాగానే కరోనా పరీక్ష చేయించుకున్నారు. వైద్యుల సూచన మేరకు హోం ఐసోలేషన్‌లో ఉన్నారు. స్వల్ప జర్వం, ఒంటినొప్పులు ఉండటంతో మరోసారి పరీక్ష చేయించుకోగా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. పవన్ కల్యాణ్‌కు ఊపిరితిత్తుల్లో నిమ్ము చేరడంతో వైద్యులు ఆయనకు యాంటీవైరస్ మందులు అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై మెగాస్టార్ చిరంజీవి దంపతులు వైద్యులను ఆరా తీశారు. ఇటీవల పవన్ కల్యాణ్ వ్యక్తిగత సిబ్బంది సైతం కరోనా బారినపడ్డారు. పవన్ హీరోగా నటించిన "వకీల్ సాబ్" సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు హాజరైన వారిలో చాలామందికి వైరస్ సోకిన విషయం తెలిసిందే.

## ప్రముఖ వైద్యుడు కాకర్ల సుబ్బారావు కన్నుమూత

హైదరాబాద్, ఏప్రిల్ 16:ప్రఖ్యాత రేడియాలజిస్ట్, ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు కన్నుమూశారు. అనారోగ్యంతో కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో ఈ ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 96 సంవత్సరాలు. కృష్ణా జిల్లాకు చెందిన డాక్టర్ కాకర్ల వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. విశాఖ ఆంధ్ర వైద్య కళాశాల నుంచి డాక్టర్ పట్టా అందుకున్నారు. 1951లో హౌస్ సర్జన్ పూర్తయిన తర్వాత అమెరికా వెళ్లారు. అమెరికా రేడియాలజీ బోర్డు పరీక్షల్లో 1955లోనే ఉత్తీర్ణత సాధించారు. 1954 నుంచి 1956 వరకు అమెరికాలోని వివిధ నగరాల్లోని ఆసుపత్రులలో పనిచేశారు. 1956లో భారత్‌కు తిరిగొచ్చి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరి ప్రధాన రేడియాలజిస్ట్‌గా పదోన్నతి పొందారు. 1970లో తిరిగి అమెరికాకు వెళ్లిపోయారు. 1986 అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పిలుపుమేరకు హైదరాబాదుకు వచ్చి, నిమ్స్ డైరెక్టర్‌గా సేవలు అందించారు. పదేళ్లపాటు ఎలాంటి వేతనం తీసుకోకుండానే సేవలు అందించారు. రేడియాలజీ విభాగంలో అనేక పుస్తకాలు రాశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. అలాగే, రాజీవ్ చక్ర నేషనల్ అవార్డు, నేషనల్ యూనిటీ అవార్డు సహా లెక్కలేనన్ని పురస్కారాలను డాక్టర్ కాకర్ల అందుకున్నారు. సుబ్బారావు మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీఎం కేసీఆర్ సంతాపం

నిమ్స్ మాజీ డైరక్టర్, ప్రముఖ వైద్యుడు పద్మశ్రీ డాక్టర్ కాకర్ల సుబ్బారావు మరణం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వైద్య రంగానికి కాకర్ల చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. నిమ్స్ డైరెక్టర్ గా ఆయన చేసిన కృషి గొప్పదన్నారు. కాకర్ల కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## టీఆర్ఎస్‌లోకి వెల్లువలా చేరికలు



రంగారెడ్డి, ఏప్రిల్ 16: : టీఆంఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి వెల్లువలా టీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పలువురు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లాలోని కొత్తూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కొత్తూరు పరిధిలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలసి పాల్గొన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన తిమ్మాపూర్ పంచాయతీ వార్డు సభ్యులు పాశం కృష్ణ, పాశం మమత అరుణ్ కుమార్, వస్కుల మమత మహేందర్ ఆధ్వర్యంలో వచ్చిన వందలాది మంది కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వారు మాటాడుతూ..సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అకర్షితులై టీఆర్ఎస్‌లో చేరామన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు.

మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.

కార్యకర్తలు అందరూ సమన్వయం చేసుకుంటూ కొత్తూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డును సంపూర్ణ మెజార్టీతో గెలిపించుకోవాలని మంత్రి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

### చరిత్రలో నేటినిజం





( ఏప్రిల్ 17 దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ జననం..)

-రాధశ్రీ

సెల్: 9494481210

## నగర సుందరీకరణ.. ఆకర్షణీయంగా ఫుట్‌పాత్‌లు

హైదరాబాద్, ఏప్రిల్ 16:నగరం సరికొత్త సొబగులను అద్దుకుంటోంది. నగర సుందరీకరణ పనుల్లో భాగంగా ఎల్బీనగర్ చెక్‌పోస్టు వద్ద హైవే రోడ్డు, సర్వీస్ రోడ్డు మధ్యలో నూతనంగా నిర్మించిన ఫుట్‌పాత్ పాదచారులను ఆకర్షిస్తుంది. అక్కడ ఏర్పాటు చేసిన బోలార్డ్స్ కనువిందు చేస్తున్నాయి. ఇక ఆ ఫుట్‌పాత్‌కు ఇరువైపులా జీహెచ్‌ఎంసీ సిబ్బంది మొక్కలు నాటుతున్నారు.

## హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మేయర్

హైదరాబాద్, ఏప్రిల్ 16: కరోనా వ్యాప్తి దృష్ట్యా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మేయర్ విజయలక్ష్మి సూచించారు. నిమ్స్‌లో కొవిడ్ టీకా రెండో డోసును జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి తీసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. 45 ఏండ్లు దాటిన వారందరూ కరోనా టీకా తీసుకోవాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు తప్పకుండా టీకా వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కొవిడ్ ఆస్పత్రిగా 'గాంధీ'

సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానను రేపటి నుంచి పూర్తిస్థాయి కొవిడ్ దవాఖానగా మారుస్తూ వైద్య ఆరోగ్య శాఖ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో శనివారం నుంచి దవాఖానలో ఓపీ సేవలను నిలిచిపోనున్నాయి. అత్యవసర సేవలను సైతం నిలిపి వేసి కేవలం కొవిడ్ బాధితులకు మాత్రమే వైద్యులు చికిత్స అందించనున్నారు. ఇప్పటికే దవాఖానలో 450కి పైగా రోగులు ఉన్నారు. నిన్న ఒక్కరోజే 150మంది చికిత్స నిమిత్తం చేరారు. గాంధీ దవాఖానకు కొవిడ్ రోగుల తాకిడి క్రమంగా పెరుగుతున్నది. దీంతో బాధితులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఇతర డిపార్టుమెంట్లను వైద్యులు ఖాళీ చేయిస్తున్నారు.

## కష్టంలో తోడున్నప్పుడే మానవజన్మకు సార్థకత : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 16: సాటి మనిషి కష్టం, సాటి మనిషి బాధ అర్థం చేసుకుని వారి కష్టంలో తోడున్నప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుందని దివ్యాంగులను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మాట సీఎం కేసీఆర్ తమకు ఎప్పుడూ చెప్తుంటారు. పేదరికంలో ఉండే పేదలు కానీ, ఇతర శారీరకమైన ఇబ్బందులు ఉండే దివ్యాంగులకు బాసటగా, ఆసరాగా నిలబడాలన్నదే టీఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కేటీఆర్ ఉద్ఘాటించారు. మీ ముఖాల్లో చిరునవ్వును చూసినప్పుడే తమకు సంతోషంగా ఉంటుందన్నారు. అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని ఎల్బీ స్టేడియంలో నిర్వహించారు. వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డితో పాటు వికలాంగులశాఖ డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఏ రాష్ట్రంలో చేయని విధంగా.. రూ. 24 కోట్ల 38 లక్షలతో 16,600 మంది దివ్యాంగులకు ఉచితంగా సహాయ పరికరాలు పంపిణీ చేయడం సంతోషాన్నిస్తుందన్నారు. నాలుగైదు నెలల కిందట దివ్యాంగుల సమస్యల పట్ల సమావేశం నిర్వహించి కొత్త ఆవిష్కరణలు రూపొందించాలని చాలెంజ్ చేయడం జరిగింది. అందులోని ఆవిష్కరణలను కొన్నింటిని ఇవాళ దివ్యాంగులకు అందిస్తున్నామని తెలిపారు.

ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నామని చెప్పారు. నైపుణ్యా శిక్షణా కేంద్రాలను దివ్యాంగుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో దివ్యాంగులకు పెన్షన్ల కింద రూ. 500 ఇస్తే.. టీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 3016 ఇస్తున్నామని పేర్కొన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లలో కూడా 5 శాతం ఇండ్లను దివ్యాంగులకు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ నిబంధన అన్ని జిల్లాల్లో అమలయ్యే విధంగా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 4 శాతం రిజర్వేషన్లను దివ్యాంగుల కోసం అమలు చేస్తామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద దివ్యాంగుల వివాహాలకు రూ. 1,25,145 చొప్పున చెల్లిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

దివ్యాంగులకు పంపిణీ చేసిన పరికరాలు

త్రిచక్ర (రిట్రోఫిట్టెడ్) మోటార్ బైక్‌లు 900, బ్యాటరీ వీల్‌చైర్స్ 650, ల్యాప్‌టాప్‌లు 300, 4జీ స్మార్ట్‌ఫోన్‌లు 400, డైసీ ప్లేయర్స్ 120, త్రిచక్ర వాహనాలు 1,500, వీల్ చైర్స్ 2,000, చంక కర్రలు 3,000, వినికిడి యంత్రాలు 1,460, అంధుల చేతికర్రలు 2,065, ఎంపీ-3 ప్లేయర్స్ 800, బ్రెయిలీ బుక్స్ 478, ఇన్నొవేటివ్ స్మార్ట్ కేన్స్ 165, ఇన్నొవేటివ్ వీల్స్‌చైర్స్ ఫర్ క్రికెటర్స్ 13, ఇన్నొవేటివ్ క్రచెర్స్ 155, ఆర్టిఫిషియల్ లింబ్స్ 334, క్యాలీపెర్స్ 260, బ్యాటరీ ట్రై సైకిళ్ల 2,000.

## మంత్రి ఎర్రబెల్లిని కలిసిన ఈ పంచాయతీ ఆపరేటర్స్ అసోసియేషన్ బృందం



హైదరాబాద్, ఏప్రిల్ 16: జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం పొంది కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పంచాయితీ పురస్కార్ సాధించిన సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును తెలంగాణ ఈ- ఆపరేటర్స్ అసోసియేషన్(ఇ-ఖూం) బృందం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వారి సమస్యలను మంత్రికి చెప్పగా వారు సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన వారిలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మడికొండ రాజ్ కుమార్, నాగి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శానగొండ రమేష్ ఇతర జిల్లాల ఈ పంచాయితీ ఆపరేటర్లు తదితరులు ఉన్నారు.

## రేపటి నుంచి పూర్తిస్థాయి కొవిడ్ దవాఖానగా గాంధీ

హైదరాబాద్, ఏప్రిల్ 16: సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానను రేపటి నుంచి పూర్తిస్థాయి కొవిడ్ దవాఖానగా మారుస్తూ వైద్య ఆరోగ్య శాఖ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.

దీంతో శనివారం నుంచి దవాఖానలో ఓపీ సేవలను నిలిచిపోనున్నాయి. అత్యవసర సేవలను సైతం నిలిపి వేసి కేవలం కొవిడ్ బాధితులకు మాత్రమే వైద్యులు చికిత్స అందించనున్నారు.

ఇప్పటికే దవాఖానలో 450కి పైగా రోగులు ఉన్నారు. నిన్న ఒక్కరోజే 150మంది చికిత్స నిమిత్తం చేరారు. గాంధీ దవాఖానకు కొవిడ్ రోగుల తాకిడి క్రమంగా పెరుగుతున్నది.

దీంతో బాధితులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఇతర డిపార్టుమెంట్లను వైద్యులు ఖాళీ చేయిస్తున్నారు.

## సతీష్ రెడ్డిని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

ములుగు, ఏప్రిల్ 16:: మాతృ వియోగంతో బాధ పడుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వై.సతీష్ రెడ్డిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్ తదితరులు పరామర్శించారు. మృతికి గల కారణా లను అడిగి తెలుసుకున్నారు. వారి కు టుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ కాలం ప్రభావం చూపే సూక్ష్మజీవుల నివారిణి 'డ్యురోకియా'ఆవిష్కరించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి

హైదరాబాద్, ఏప్రిల్ 16:189 రూపాయల నుంచి అందుబాటులో ఉండే తదుపరితరం సూక్ష్మజీవుల నివారిణి 'డ్యురోకియా' 99.99% సూక్ష్మజీవులను నిర్మూలించి ఉపయోగించిన 35 రోజుల వరకు ప్రభావం చూపుతుంది- శ్రీ రమేష్ పోఖ్రియాల్ 'నిశాంక్'ప్రపంచంలో తొలిసారిగా ఐఐటీ హైదరాబాద్ పరిశోధకులు సూక్ష్మ జీవులను నిర్మూలించడానికి తక్కువ ఖర్చుతో ఎక్కువకాలం ప్రభావం చూపే విధంగా అభివృద్ధి చేసిన 'డ్యురోకియా' సిరీస్ ను కేంద్రవిద్యాశాఖ మంత్రి శ్రీ రమేష్ పోఖ్రియాల్ 'నిశాంక్'ఈ రోజు వర్చువల్ విధానంలో ఆవిష్కరిం చారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ బయోమెడికల్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు ఎఫోకేర్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు డాక్టర్ జ్యోత్స్నేందు గిరి నాయకత్వంలో పరిశోధకులు దీనిని అభివృద్ధి చేశారు. దీనిని ఐటిఐసి, ఐఐటి హైదరాబాద్ లో పరీక్షించి కోవిడ్-19 వైరస్ వ్యాప్తిని సమర్ధంగా ఎదుర్కొనేలా అభివృద్ధి చేశారు. వినూత్నంగా ఎక్కువకాలం ప్రభావం చూపేలా 'డ్యురోకియా' సిరీస్ ను పరిశోధకులు అభివృద్ధి చేశారు. 'డ్యురోకియా' ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ బోర్డ్ అఫ్ గవర్నర్స్ చైర్మన్ శ్రీ. బి. వి. ఆర్. మోహన్ రెడ్డి, ఈఎస్ఐసి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్, హైదరాబాద్ వ్యవస్థాపక డీన్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస్, హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి, ఐఐటీ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ రమేష్ పోఖ్రియాల్ భారత దేశం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరెంద్ర మోది ఆశయాలకు అనుగుణంగా 'డ్యురోకియా'ను అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. తదుపరి తరానికి చెందిన ఈ 'డ్యురోకియా' సూక్ష్మ క్రిములను అతి తక్కువ ఖర్చుతో నిర్మూలిస్తుంది అన్నారు. 189 రూపాయల ఖరీదు చేసే 'డ్యురోకియా' 99.99% క్రిములను వెంటనే నిర్మూలిస్తుందని వాడిన 35 రోజుల వరకు ప్రభావం చూపిస్తుందని మంత్రి వివరించారు. ఉపయోగించిన వెంటనే క్రిములను ( 60 సెకన్లలో) నిర్మూలించి, ఎక్కువ కాలం ప్రభావం చూపే 'డ్యురోకియా' ప్రస్తుత విపత్కర పరిస్థితిలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. సూక్ష్మ క్రిములను నిర్మూలించడానికి 'డ్యురోకియా' పనిచేసే విధానాన్ని కేంద్రప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయోగశాలు పరీక్షించి ఆమోదించాయని, దీనిని హైదరాబాద్ ఐఐటీ ప్రాంగణంలో పరీక్షించారని ఆయన అన్నారు.

'డ్యురోకియా'ని అభివృద్ధి చేసిన పరిశోధకులను అభినందించిన మంత్రి ఇటువంటి విప్లవాత్మక ఆవిష్కరణలకు హైదరాబాద్ ఐఐటీ వేదిక కావాలని అన్నారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి ప్రజలకు ప్రయోజనం కలిగించే ఉత్పత్తుల పరిశోధనల్లో తమ సంస్థ ముందుంటుందని అన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో తమ సంస్థ తక్కువ ఖర్చుతో వెంటిలేటర్లు, సమర్థంగా పనిచేసే మాస్కులను, మొబైల్ యాపులను, వేగంగా కోవిడ్ పరీక్షలు నిర్వహించే కిట్లను అభివృద్ధి చేసి అందించిందని ఆయన చెప్పారు.

## పోలీస్‌స్టేషన్ల రైటర్లు కీలకపాత్రపోషించాలి

### -అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్

కరీంనగర్. ఏప్రిల్ 16 (నేటి నిజం ప్రతినిధి):వివిధ పోలీస్‌స్టేషన్ల విధినిర్వాహణలో రైటర్లు కీలకపాత్ర పోషించాలని అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ అన్నారు. వివిధ కేసుల దర్యాప్తు అధికారులకు తమ అనుభవాలను జోడిస్తూ తమవంతుగా సహకారం అందిస్తూ నిందితులకు శిక్షలుపడేలా పకడ్బం దీవ్యూహాలను రూపొందించాలని చెప్పారు.

శుక్రవారం నాడు కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లు, వివిధ కార్యాలయాలకు చెందిన రైటర్లకు కమీషనరేట్ కేంద్రంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ మాట్లాడుతూ పోలీసులు టెక్నాలజీ వినియోగంతో ముందుకు సాగాలన్నారు. ధరఖాస్తు స్వీకరణ నుండి మొదలుకుని కేసు పూర్తయ్యేంతవరకు టెక్నాలజి వినియోగంపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. మారుతున్నకాలానికనుగుణంగా వృత్తినైపుణ్యాన్ని పెంపొంది ంచుకోవడం ద్వారానే విధుల్లో రాణించవచ్చని పేర్కొన్నారు. కేసుల వివరాల నమోదులో సాంకేతికపరమైన లోపాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టులో కేసుల దర్యాప్తుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్‌చేయాలని చెప్పారు. స్టేషన్లకు చెందిన ఎస్‌హెచ్‌ఓల తర్వాత కీలక పాత్ర రైటర్లదని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలందించవచ్చని తెలిపారు. పోలీస్‌స్టేషన్లలో క్రమపద్దతిలో రికార్డుల నిర్వాహణను కొనసాగించాలని, ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు కేసుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు. వివిధ రకాల సమాచారాన్ని వేర్వేరుగా నిక్షిప్తం చేసినట్లయితే సులువుగా ఉండటంతోపాటు కేసుల వివరాలు వెంటనే తెలుసుకోవచ్చని తెలిపారు. కేసుల వివరాలను నమోదు చేయడంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. స్టేషన్ రైటర్లు టిఎస్‌కాప్ యాప్‌నకు అనుసంధానం అయ్యే వివిధ రకాల యాప్‌ల వినియోగంపై పట్టుసాధించాలని చెప్పారు. పోలీస్‌స్టేషన్‌లోని వివిధస్థాయిలకు చెందిన పోలీసు సమస్యలను హెచ్‌ఆర్‌యంఎస్ విధానం ద్వారా దృష్టికి తీసుకరావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మానకొండూరు, ఐటిసెల్ ఇన్స్‌పెక్టర్లు సంతోష్‌కుమార్, సిహెచ్ నటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని యూనివర్శిటీల పరీక్షలు వాయిదా

జైపూర్, ఏప్రిల్ 16:: కొవిడ్-19 సెకండ్ వేవ్ నేపథ్యంలో రాజస్థాన్‌లోని అన్ని యూనివర్సిటీల పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఆ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి భన్వర్ సింగ్ తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో కరోనా కేసులు పెరుగుతున్న దృష్ట్యా అన్ని రకాల పరీక్షలను తదుపరి ఆదేశాలు వెలువరించేంతవరకు వాయిదా వేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కొవిడ్ భారిన పడకుండా సమాజంలో అవగాహన పెంపొందించాల్సిందిగా విద్యార్థులకు మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో వారాంతపు కర్ఫ్యూని విధిస్తున్నట్లు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ గురువారం పేర్కొన్న సంగతి తెలిసిందే. అంతకుక్రితమే 10, 12వ తరగతుల పరీక్షలను వాయిదా వేశారు. అదేవిధంగా 1 నుండి 9, 11వ తరగతుల విద్యార్థులను పరీక్షలు లేకుండానే పై తరగతులకు ప్రమోట్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం వెలువరించింది.

# మధ్యప్రదేశ్ లో కోవిడ్ పరిస్థితిపై కేంద్ర హోమ్ కార్యదర్శి అధ్యక్షతన సమీక్ష సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 15:కేంద్ర హోం శాఖ కార్యదర్శి శ్రీ అజయ్ కుమార్ భల్లా, కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేశ్ భూషణ్ తో కలిసి జరిపిన ఔన్నత స్థాయి సమావేశంలో మధ్యప్రదేశ్ లో కోవిడ్-19 పరిస్థితిని సమీక్షించారు. అక్కడ నిఘా పెంపు, వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలగురించి ఆరోగ్య అధికారులతో చర్చించారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇక్బాల్ సింగ్ బెయిన్స్, ఐసిఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బలరామ్ భార్గవ, డిజిహెచ్ ఎస్ డాక్టర్ సునీల్ కుమార్ తోబాటు మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్, నిఘా విభాగం అధికారి కూడా పాల్గొన్నారు.

వారం వారం మధ్యప్రదేశ్ లో తాకా కోవిడ్ కేసులు 13.4% చొప్పున పెరుగుదల నమోదు చేసుకున్నాయి. గత రెండు వారాల్లో రాష్ట్రంలో దాదాపు 79% కేసుల పెరుగుదల నమోదైంది. గత 30 రోజుల్లో 44 జిల్లాల్లో అత్యధిక సమ్యలో కోవిడ్ కేసులు రావటం కలవరపరచింది. భోపాల్, ఇండోర్, గ్వాలియర్, ఖండ్వా జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అక్కడి వ్యాధి నిర్ధారణ పరీక్షలు, విశ్లేషణలమీద కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఏప్రిల్ 7-13 మధ్య వారానికి, 17-23 మధ్య వారానికి జరిగిన ఆర్ టి-పిసిఆర్ పరీక్షలు 67% నుంచి 73% కు పెరగటం, యాంటిజెన్ పరీక్షలు 31% నుంచి 25 % కు తగ్గటం కూడా పరిశీలించారు. ఎన్ 95 మాస్కులు, పిపిఇ కిట్లు, హెచ్ సి క్యు టాబ్లెట్లు వెంటిలేటర్లు, ఆక్సిజెన్ సిలిండర్లు తగినన్ని అందుబాటులో ఉండటం గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు.

కోవిడ్ కు రాష్టం స్పందించటంలో ఎదురవుతున్న ప్రధాన అవరోధాలను కూడా కేంద్ర హోం కార్యదర్శి చర్చించారు. పడకల కొరత, ఆక్సిజెన్ సరఫరాతో కూడిన పడకల కొరత, ఇతర మౌలిక సదుపాయాల కొరత గురించి ప్రస్తావించారు. అత్యవసరం కాని సందర్భాలలో ప్రజల కదలికలు నియంత్రించాలని, గుమికూడటాన్ని నివారించాలని, వ్యాధి సోకే అవకాశమున్న సామాజిక కార్యక్రమాలకు దూరంగా ఉండేట్టు చూడాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సూచించారు. పట్టణ ప్రాంతాలమీద మరింతగా దృష్టి సారించాలని కూడా కోరారు.

ఇప్పుడున్న సౌకర్యాలకు తోడుగా రైల్వే, ఇ ఎస్ ఐ, సెయిల్ కోల్ ఇండియా తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలోని ఆస్పత్రులు వినియోగం కోసం అవసరమైతే ఆ విషయం తెలియజేయాలని కూడా రాష్ట అధికారులను హోమ్ శాఖ కార్యదర్శి కోరారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల్కు అనుగుణంగా ఎంబిబిఎస్ ఫైనలియర్ విద్యార్థులను, నర్సింగ్ విద్యార్థులను కూడా వైద్యసేవలకు వాడుకోవాలని సూచించారు. ఆస్పత్రులలో ఆక్సిజెన్ ను హేతుబద్ధంగా వాడుకొవాలని సూచించారు. ఇందుకోసం రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు జారీచేసిన మార్గదర్శకాలను పాటించాలని పిలుపునిచారు. ఆస్పత్రులు, జిల్లా సమీక్షా సంఘాలు ఎప్పటికప్పుడు ఆక్సిజెన్ అవసరాలను సమీక్షించాలని ఇందుకోసం ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎలాంటి కొరతా లేకుండా చూసుకోవాలని కోరారు.

మరణాల సంఖ్య తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించిన అనంతరం ఈ క్రింది వ్యూహం పాటించాల్సిందిగా మధ్యప్రదేశ్ అధికారులకు సూచించారు:

కోవిడ్ పరీక్షల సంఖ్య అన్ని జిల్లాలలో గణనీయంగా పెంచటం కనీసం 70శాతం ఆర్ టి పి సి ఆర్ పరీక్షలు చేయటం, జన సాంద్రత ఎక్కువగా ఉన్నచోట్ల స్క్రీనింగ్ పరీక్షలకు రాపిట్ యాంటిజెన్ పరీక్షలు జరపటం , తాజా గా క్లస్టర్లు బైటపడుతున్న చోట్లమీద దృష్టిపెట్టటం. రాపిడ్ యాంటిజెన్ లో నెగటివ్ వచ్చిన వాళ్ళకి కచ్చితంగా ఆర్ టి-పిసిఆర్ పరీక్షలు జరపటం

వ్యాధి వ్యాప్తి నివారణకు ఆనవాలు పట్టటం, నియంత్రించటం, నిఘాపెంచటం అనే పద్ధతులు పాటించటం

దగ్గరగా సంచరించినవారిని కనీసం 25-30 మందిని గుర్తించి ఆనవాళ్ళ కనబడగానే 72 గంటల్లోగా ఐసొలేషన్ కు తరలించటం, మరిన్ని పరీక్షలు జరపటం

సోకినవారిని, వారితో కలసి తిరిగిన వారిని గుర్తించి వాటి ఆధారంగా క్లస్టర్లను ఎంపిక చేయటం. కంటెయిన్మెంట్ జోన్లను నిర్ధారించటం

ఓకిత్స అందించటం, ఇళ్ళలో ఐసొలేషన్ లొ ఉన్నవారికి కూడా తగిన వైద్య సాయం అందించటంలో రాష్టం పాత్ర గురించి మరోమారు గుర్తు చేశారు.

ఐసొలేషన్ పడకల పెంపు, ఆక్సిజెన్ పడకలు అందుబాటులో ఉంచటం, ఐసియు పడకలు తగినన్ని సిద్ధం చేయటం, అంబులెన్స్ లు సిద్ధంగా ఉంచటం మీద దృష్టి సారించాలని కోరారు.

అత్యవసర పరిస్థితులకు తగినంత ఆక్సిజెన్ అందుబాటుకు ప్రణాళికలు సిద్ధంచేయటం, మరణాలు తగ్గించటం మీద దృష్టిపెట్టటం, చికిత్సావిధానాలు సక్రమంగా పాటించటం మీద దృష్టిపెట్టాలన్నారు.

కోవిడ్ వ్యాప్తి నిరోధానికి తగినట్టు ప్రజలు వ్యవహరించటం మీద దృష్టిపెట్టాలని, ప్రజలలో అవగాహన పెంచటానికి స్థానిక సాంస్కృతిక, కళా బృందాలను వాడుకోవాలని కోరారు. అవసరమైతే పోలీసుల సాయంతో నిర్బంధంగా జాగ్రత్తలు పాటించేట్టు చూడటం కూడా సూచనలలో ఉంది. నిర్దిష్ట కాలపరిమితికి తగినట్టుగా కోవిడ్ టీకాలు వేయించటం మీద కూడా దృష్టిపెట్టాలని రాష్ట అధికారులకు కేంద్ర అధికారులు సూచించారు. అర్హులైన ఆరోగ్య సిబ్బందికి, కోవిడ్ యోధులకు 100% టీకాలు పూర్తిచేయాలన్నారు.


స్వర్గీయ శ్రీ చౌడారపు సుదర్శన్ గారి స్మృత్యర్థం వారి కుమారుడు శ్రీచౌడారపు శ్రీధర్ గారు మరియు

సినీవాలి Online Weekly Magazine తెలుగు సాహిత్య వారపత్రిక సంయుక్త నిర్వహణలో

"ఏ జిల్లా ఏ జిల్లా" కవితల పోటీ

జిల్లాకు ఒక ఉత్తమ కవిత చొప్పున తెలంగాణలోని ముప్పై మూడు జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలు, ఒక బహుమతి ప్రవాస ఆంధ్రులు(ఇతర రాష్ట్రాలు) ఒక బహుమతి ప్రవాస భారతీయులకు(ఇతర దేశాలు) చొప్పున

మొత్తం 48 బహుమతులు, ఒక్కొక్కరికి రూ.500/- చొప్పున

కవిత ప్రచురించిన రోజునే గూగుల్ పే ద్వారా పంపబడుతుంది.

కవులారా కలాలు ఝుళిపించండి..!

సినీవాలి వారపత్రిక విజయపథంలో మీరూ భాగస్వాములు కండి!!



శ్రీ చౌడారపు శ్రీధర్

జాయింట్ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ ప్రభుత్వం

చౌడారపు శ్రీధర్ నిర్మల్ జిల్లాలో జన్మించారు. గ్రూప్ వన్ అధికారిగా ఎంపికయిన ప్రతిభాశాలి. ప్రస్తుతం రాష్ట్రస్థాయి అధికారిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. చక్కని పొందికైన కుటుంబం. వారి శ్రీమతి శారద సమర్థురాలైన గృహిణి. పిల్లలను చక్కగా తీర్చిదిద్దుతున్నారు. పెద్దకూతురు శ్రద్ధ ఈ మధ్యనే ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎన్ఐటి, భోపాల్ వెళ్లింది. రెండవ కూతురు శ్రావ్య ఇక్కడే చదువుతుంది.

సమస్యలకు స్పందించే గుణం, ఆర్ద్రత కలిగి ఉండడమే ఉత్తమ కవి లక్షణాలు. అటువంటి లక్షణాలు పుష్కలంగా ఉన్న శ్రీధర్ గారు మంచి కవి. సమస్య మూలాలను అర్థం చేసుకుని ఆ సమస్యలను సుమధుర తెలుగు భాషలో పొదిగి కవితలల్లుతున్నారు. ఈ మధ్యనే స్వర్గస్థులైన వారి నాన్నగారు శ్రీచౌడారపు సుదర్శన్ మరణం ఆయనను విషాదంలో ముంచెత్తింది. అందుకే వారి స్మృత్యర్థం ఈ కవితల పోటీ నిర్వహిస్తున్నారు. ప్రతి పత్రికనూ పోషించే విశాల హృదయమున్న మారాజు శ్రీధర్‌గారు.

- ◆ సబ్జెక్ట్ మీ ఇష్టం.
- ◆ ఒక్కొక్కరు ఒక్క కవిత మాత్రమే పంపాలి.
- ◆ వర్డ్ ఫార్మాట్ లో పంపిన కవితలు మాత్రమే పరిశీలనకు స్వీకరించబడతాయి.
- ◆ పాఠకులకు బోర్ కొట్టనంత నిడివిలో ఉంటే బెటర్.
- ◆ సినీవాలి పత్రిక కోసం ప్రత్యేకంగా రాసిన కవితలను పంపండి.
- ◆ కవిత మీ స్వంతమేననీ, ఇంతకుముందెక్కడా ప్రచురణ కానీ ప్రసారం కానీ కాలేదనీ, మరే పత్రిక పరిశీలనలోనూ లేదని హామీ పత్రం జత చేయడం మర్చిపోకండి.

ఎంపికలో ఎవరి ప్రమేయమూ, ప్రభావమూ ఉండదు. కాబట్టి మంచి కవితలనే ఎన్నుకుంటాము.

డా॥ప్రభాకర్ జైనీ

ప్రధాన సంపాదకులు

కవితలు మాకు చేరడానికి చివరి తేదీ 15మే 2021

మీ కవితలను పంపించాల్సిన మెయిల్ ఐడి:

cineevaaliweekly@gmail.com

జయహెూ కవీ!! జయహెూ చౌడారపు శ్రీధర్!! జయహెూ సినీవాలి!!!


# ఆపరేషన్ తలాష్ అమలుతో పరిష్కారం దిశగా అపరిష్కృత కేసులు

**-వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ బృందాలు అంకితభావంతో చేస్తున్న కృషితో**

**-ఆశించిన ఫలితాల దిశగా ముందుకు**





కరీంనగర్. ఏప్రిల్ 16 (నేటినిజం ప్రతినిధి):దీర్ఘకాలం నుండి అపరిష్కృతంగా ఉన్న నేరాలు, నిందితులు పరారీలో ఉండటం వల్ల పరిష్కారం దిశగా ముందుకుసాగని కేసులను వరిష్కరించేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ తలాష్'' కార్యక్రమం ఆశించినస్థాయిలో ఫలితాలను సాధిస్తోంది. పలుకేసుల్లో నిందితులు పట్టుబడుతుండటంతోపాటు, వివిధ నేరాల్లో పెండింగ్‌లో ఉన్న వారెంట్లను అమలు చేసేందుకు వివిధ స్థాయిలకు చెందిన పోలీసులు అంకితభావంతో కృషిచేన్నూ లక్ష్యసాధన దిశగా ముందుకుసాగుతున్నారు. దీర్ఘకాలం నుండి అపరిష్కృతంగా ఉన్న కేసులపై నిర్వహిస్తున్న ఈ ఆవరేషన్‌లో ఎన్నోఅవరోధాలు ఎదురవుతున్నా పోలీసులు ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుని వ్యూహాత్మకంగా ముందుకుసాగుతున్నారు.

**సూక్ష్మం పరిశోధన, గొలుసుకట్టు సమాచారమే ఆయుధంగా**

ఈ ఆపరేషన్ తలాష్ కార్యక్రమాన్ని పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకుని లక్ష్యసాధనకోసం అంకితభావంతో కృషిచేస్తున్నారు. గతకొన్ని సంవత్సరాల క్రితం జరిగిన కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితుల కోసం ఆరాతీసేందుకు వారెంట్ల బృందాలకు చెందిన వివిధస్థాయిలకు చెందిన పోలీసులు అప్పుడు వారితో సాన్నిహిత్యం కలిగిఉన్న, వారు అప్పుడు చేసిన వృత్తి, వ్యాపారాల్లో సంబంధాలు కలిగిఉన్న వారిని సంప్రదిస్తూ సదరు వ్యక్తులు ఏ ప్రాంతానికి చెందినవారు ఇప్పుడేం చేస్తున్నారనే విషయాలను ఆరాతీస్తున్నారు. తప్పించుకుని తిరుగుతున్న నిందితులకు సంబంధించిన కేసుడైరీలను సునిశితంగా పరిశీలించడం ద్వారా ఒక అంచనాకు వచ్చి కమిషనరేట్ పరిధితోపాటు వివిధజిల్లాలు, రాష్ట్రాలకు పయనమై ఆయాప్రాంతాలకు చెందిన ప్రజల అలంకారానికి అనుగుణంగా వేషాధారణలు మార్చి రోజులతరబడి వేచిచూస్తూ పక్కాసమాచారంతో వారిని పట్టుకుంటూ న్యాయస్థానాల్లో ప్రవేశపెడుతున్నారు. దీంతో వివిధ కేసుల్లో గత 25నుండి 30సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులు పట్టుబడుతున్నారు.

**పురుషులతో పోటీపడుతూ మహిళా పోలీసులు సైతం...**

గతకొన్ని సంవత్సరాలుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉండి తప్పించుకుని తిరుగుతున్న నిందితులపై ఉన్న వారెంట్లను అమలుచేసి అరెస్ట్ చేసేందుకు మహిళా పోలీసులు సైతం మగపోలీసులతో పోటీవడుతూ కుటుంబాలకు దూరంగా ఉంటూ లక్ష్యసాధనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఈ ప్రయత్నంలో వారు సాధిస్తున్న ఫలితాలు ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఈ ఆపరేషన్ తలాష్‌ను ఒకయజ్ఞంలా స్వీకరించి ముందుకుసాగుతున్నారు. మార్చినెల 24న ప్రారంభమైన ఈ ఆవరేషన్ ఈనెల చివరి వరకు కొనసాగనుంది. కమిషనరేట్‌వ్యాప్తంగా దీర్ఘకాలం నుండి పెండింగ్‌లో వారెంట్లు 480 ఉండగా ఇప్పటి వరకు 68 వారెంట్లలో నిందితులను అరెస్ట్ చేశారు. వారెంట్ల అమలుకోసం ఏర్పాటైన బృందాలు సాధిస్తున్న ఫలితాల్లో కొన్ని ఈ విధంగా ఉన్నాయి.

2019లో కరీంనగర్‌లో బిఎస్‌కె పేరుగల బంగారు ఆభరణాల విక్రయానికి సంబంధించిన దుకాణంలో పనిచేస్తున్న వ్యక్తులు బోయవాడకు చెందిన ఒక మహిళపై దౌర్జన్యానికి పాల్పడి దాడి జరిపారు. ఈ కేసులో నిందితులు 13మంది కాగా ఇందులో నలుగురు పరారీలో ఉన్నారు. పోలీసులు అత్యాధునిక సాంకేతక పరిజ్ఞానం వినియోగం, ప్రత్యేక సమాచార వ్యవస్థ ఏర్పాటుతో ఈ కేసులో తప్పించుక తిరుగుతున్న వరంగల్‌కు చెందిన పవన్‌సింగ్, రామన్నపేటకు చెందిన శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు.

2017లో ఉత్తరప్రదేశ్ నుండి జీవనోపాధికోసం వచ్చిన ఓ వివాహిత (25)పై అత్యాచారం జరిగింది. కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మంగళ్‌సింగ్‌ను ఆపరేషన్ తలాష్‌లో భాగంగా ఏర్పాటైన పోలీసుల బృందం నిందితుడిని అరెస్టు చేసింది. 2016లో కరీంనగర్‌లోని భగత్‌నగర్ ప్రాంతంలో జరిగిన దొంగతనం కేసులో పరారీలో ఉన్న ముగ్గురు నిందితులు ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటకు చెందిన ఉడుగుల సురేందర్ అలియాస్ సురేష్, ఎల్‌యండి కాలనీలోని హుస్సేనీగడ్డకు చెందిన మహ్మద్ ఇబ్రహీం, జగిత్యాలకు చెందిన రమేష్‌లను అరెస్ట్ చేశారు. 2014లో భూమి విక్రయిస్తామని నమ్మించి అమాయకుల నుండి డబ్బులు తీసుకుని ఇప్పటి వరకు పరారీలోఉన్న కరీంనగర్‌లోని కశ్మీర్‌గడ్డకు చెందిన భార్యాభర్తలు ఎలగందుల అజయ్‌కుమార్, ఆయన భార్య శాలినిలను ఈ ప్రత్యేక బృందాలు అరెస్టు చేశాయి. 2017లో కరీంనగర్ టూటౌన్ పరిధిలోని పద్మానగర్ నుండి మైనర్‌బాలికను కిడ్నాప్ చేసిన కేసులో హుస్నాబాద్ అక్కన్నపేట నర్సింగ్‌తండాకు చెందిన భూక్యా పరమేష్‌ను పోలీసులు నాలుగు సంవతసరాల తర్వాత కామారెడ్డిలో ఉన్నట్లు సమాచారం సేకరించి అరెస్ట్ చేశారు. 2019లో కరీంనగర్ టూటౌన్ పరిధిలోని రాంనగర్‌లో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు నిందితుల్లో తప్పించుకుని తిరుగుతున్న హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ధర్మారం రవిని పోలీసులు రెండురోజులు మాటువేసి పట్టుకుని అరెస్ట్ చేశారు. మరోనిందితుడు ఖమ్మంకు చెందిన షేక్‌జానీ న్యాయస్థానంలో లొంగిపోయాడు. ఇలా పెండింగ్‌లో ఉన్న పలునేరాలు పరిష్కారంలో కొలిక్కివస్తున్నాయి. 2015లో నిర్మల్‌జిల్లా కడెం ప్రాంతం చిట్యాలకు చెందిన కొత్తపల్లి నారాయణ అలియాస్ గుమ్మడి నారాయణ విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామంటూ 08మంది నిరుద్యోగ యువకుల వద్దనుండి 15లక్షల రూపాయల డబ్బులు తీసుకుని పరారీలో ఉండగా ఈ ప్రత్యేక బృందాలు ఆచూకీ కనుగొని అరెస్ట్ చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా మిగతా కేసుల్లో కూడా నిందితులు అరెస్ట్‌కాబడుతున్నారు. దీర్ఘకాలం నుండి అపరిష్కృతంగా, నిందితులు పరారీలో ఉన్న కేసులను పరిష్కరించేందుకు కమిషనరేట్ పోలీసులు కొనసాగిస్తున్న ఈ ఆపరేషన్ తలాష్ తో పలుకేసుల్లో నిందితులు శిక్షింపబడే అవకాశాలు ఏర్పడటమే కాకుండా అపరిష్కృతంగా ఉన్న పలుకేసులు పరిష్కారం దిశగా ముందుకుసాగుతున్నాయి.

ఆపరేషన్ తలాష్‌తో న్యాయస్థానాల్లో లొంగిపోతున్న కొందరు నిందితులు

కమిషనరేట్ పోలీసులు కొనసాగిస్తున్న ఈ ఆవరేషన్ తలాష్ కార్యక్రమంతో వివిధ పాతనేరాల్లో నిందితులుగా ఉండి తప్పించుకు తిరుగుతున్న అనేకమంది నిందితులు నేరుగా న్యాయస్థానాలకు వచ్చి లొంగిపోతున్నారు. ఇప్పటి వరకు వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 50కిపైగా నిందితులు న్యాయస్థానాల్లో లొంగిపోయారు.

వెలుగులోకి వస్తున్న మృతిచెందిన నిందితులు

**వారి మరణధృవపత్రాలు న్యాయస్థానాల్లో అప్పగిస్తున్న పోలీసులు**

వివిధ కేసుల్లో నిందితులుగా ఉండి మృతి చెందిన వారికి సంబంధించిన ధృవపత్రాలను సేకరిస్తూ ఈ ఆవరేషన్‌లోని వివిధస్థాయిలకు చెందిన పోలీసులు న్యాయస్థానాలకు అందజేస్తున్నారు. దీంతో ఎంతమంది నిందితులు పరారీలలో ఉన్నారు. మృతిచెందిన వారి వివరాలు తెలుస్తున్నాయి.

బృందాల్లోని వివిధస్థాయిలకు చెందిన పోలీసులు అంకితభావంతో చేస్తున్న కృషితో ఆశించిన ఫలితాల సాధనలో కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు సఫలీకృతమయ్యే ప్రయత్నాలను పలుకోణాల్లో చేస్తూ తమ సమరతను చాటేందుకు పోటీపడుతుండటం ఆహ్వానించదగిన పరిణామం.

# రాష్ట్రాలు / యుటిలలో కోవిడ్-19 నిర్వహణ కోసం పిఎస్‌యులు తమ ఆసుపత్రి పడకలను ప్రత్యేకంగా కేటాయించాలని వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలకు సూచించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

హైదరాబాద్, ఏప్రిల్ 15:కోవిడ్-19 వల్ల కేసులు మరియు మరణాలు గత కొన్ని వారాల నుండి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు మరియు యుటిలలో పెరుగుతున్నాయి. కోవిడ్ నిర్వహణ, ప్రజారోగ్య ప్రతిస్పందన చర్యలలో రాష్ట్రాలకు ముందస్తుగా సహకరించే సహకార వ్యూహం ద్వారా కేంద్ర ప్రభుత్వం కోవిడ్-19 పై పోరాటానికి 'ప్రభుత్వం మొత్తం సంసిద్ధం' అనే విధానంతో నేతృత్వం వహిస్తుంది. ఈ ప్రతిస్పందనలో భాగంగా, పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు రాష్ట్రాలు / యుటిలకు అవసరమైన అన్ని సహకారాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం, సాధికారిత సమూహాలు, కార్యదర్శులు, అనేక మంత్రిత్వ శాఖలు కలిసి పనిచేస్తున్నాయి.

దేశవ్యాప్తంగా తీవ్రమైన కోవిడ్-19 రోగుల సమర్థవంతమైన క్లినికల్ నిర్వహణ కోసం ఆసుపత్రి మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచడానికి కీలకమైన నిర్ణయం తీసుకుంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలను తమ నియంత్రణలో ఉన్న ఆసుపత్రులకు లేదా వారి పిఎస్‌యులకు కోవిడ్ నుండి సంరక్షణ కోసం ఆసుపత్రులలో వార్డులు లేదా ప్రత్యేక బ్లాకులు గత సంవత్సరం చేసినట్లుగానే ప్రత్యేకంగా కేటాయించేలా ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ ఆస్పత్రులు / బ్లాకులు కోవిడ్-19 కేసుల నిర్వహణకు, ధ్రువీకరణ ఆయిన కోవిడ్-19 కేసులకు ప్రత్యేక సంరక్షణతో సహా చికిత్స సేవలను అందించడానికి ప్రత్యేక ఎంట్రీ మరియు ఎగ్జిట్ పాయింట్లను కలిగి ఉండాలి, . అదనంగా, ఆక్సిజన్ కలిగి ఉన్న పడకలు, ఐసియు పడకలు, వెంటిలేటర్లు మరియు ప్రత్యేకమైన క్రిటికల్ కేర్ యూనిట్లు (అందుబాటులో ఉన్న చోట), ప్రయోగశాల సేవలు, ఇమేజింగ్ సేవలు, వంటగది, లాండ్రీ మొదలైన అన్ని సహాయక, సేవలను ప్రత్యేకమైన ఆరోగ్య సిబ్బందితో పాటు అందించడానికి ఈ ప్రత్యేకించిన ఆసుపత్రి వార్డులు లేదా బ్లాకులు ఏర్పాటు చేయాలి.

కేంద్ర మంత్రిత్వ శాఖలకు రాసిన లేఖలో, దేశవ్యాప్తంగా కోవిడ్ కేసుల ఆకస్మిక పెరుగుదల, ప్రస్తుత పరిస్థితి నేపథ్యంలో గత సంవత్సరం మాదిరిగానే అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు / విభాగాలు మరియు వారి పిఎస్‌యులు, వారి నుండి సహాయక చర్యలు వారి నియంత్రణలో ఉన్న ఆసుపత్రులు తీసుకోవాలని పిలుపునిచ్చింది.

ఈ హాస్పిటల్ వార్డులలో / బ్లాకులలో ప్రజలకు అవసరమైన చికిత్స పొందటానికి, అటువంటి ప్రత్యేకించిన ఆస్పత్రి వార్డులు / బ్లాకుల వివరాలను ప్రజలకు అందించాలని, సంబంధిత రాష్ట్రాల / యుటిలు ఆరోగ్య శాఖలతో సమన్వయం చేసుకోవాలని కేంద్ర మంత్రిత్వ శాఖలకు సూచించడం జరిగింది. ఈ ప్రయోజనం కోసం సంబంధిత రాష్ట్రాలు / యుటిలతో అవసరమైన సమన్వయం కోసం నోడల్ అధికారిని మంత్రిత్వ శాఖ / విభాగం నుండి నామినేట్ చేయవచ్చని, వారి సంప్రదింపు వివరాలను సంబంధిత రాష్ట్రాలు / యుటిలతో పాటు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో పంచుకోవాలని సూచించారు.

# ఒడిశాలోని ధమారా నదిపై రూ.110 కోట్ల విలువైన రోపాక్స్ జెట్టి ప్రాజెక్ట్ రానుంది

హైదరాబాద్, ఏప్రిల్ 15:ఒడిశాలోని ధమారా నదిపై ఆల్-వెదర్ రోపాక్స్ (రోల్-ఆన్ / రోల్-ఆఫ్ ప్యాసింజర్) జెట్టీ, అనుబంధ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి రూ .50.30 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్ ఞ జలమార్గాల మంత్రిత్వ శాఖ (ఎంఓపీఎస్డబ్ల్యూ) అనుమతించింది. సాగర్మాల కార్యక్రమం కింద చేపట్టే ఈ ప్రాజెక్టు వల్ల భద్రక్ జిల్లాలోని కనినాలి, కేంద్రపారా జిల్లాలోని తలచువా మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించవచ్చు. ఒడిశా ఈ ప్రాజెక్టుకు అదనంగా 50% నిధులు సమకూరుస్తుంది. ఈ ప్రాజెక్టు మొత్తం మూలధన వ్యయం రూ .110.60 కోట్లు. వీటితో కనిలి, తలాచువా వద్ద ఆర్ఓ-పాక్స్ జెట్టి నిర్మాణం, పార్కింగ్ ఏరియా డెవలప్‌మెంట్, నావిగేషనల్ ఎయిడ్స్, డ్రెడ్జింగ్ వంటి సదుపాయాలను నిర్మిస్తారు. ఈ జలరవాణా మార్గం వల్ల రెండు ప్రాంతాల మధ్య ప్రయాణ సమయం 6 గంటల నుండి గంటకు తగ్గుతుంది. ప్రస్తుతం ఉన్న ఘాట్లతోపాటు ఆల్-వెదర్ రోపాక్స్ జెట్టీలను అభివృద్ధి చేస్తారు. దీనివల్ల పడవలు, లాంచీలు, ఇతర నౌకలకు వసతి కల్పించవచ్చు. 10 తేలికపాటి మోటారు వాహనాలు, 20 మోటర్‌బైకలతో పాటు ఒకేసారి 60 మంది ప్రయాణికులను తీసుకెళ్లగల సామర్థ్యం ఉన్న భారీ నౌకను కూడా నడపవచ్చు. ఈ ప్రాజెక్ట్ ధమ్రా నది చుట్టూ ఉన్న స్థానికులకు పరోక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. తలాచువా నుండి ధమ్రా వరకు 200 కిలోమీటర్ల దూరాన్ని రోడ్డు ద్వారా ప్రయాణించాల్సిన భద్రాక్ జిల్లాలోని కనినాలి, కేంద్రాపాడ జిల్లాలోని తలాచువా ప్రాంతాలు ధమ్రా నది ఉత్తర, దక్షిణ ఒడ్డున ఉన్నాయి. తలాచువా సమీప గ్రామాల ప్రజలు తమ జీవనోపాధి కోసం ఎక్కువగా ధమ్రా ఓడరేవుపై ఆధారపడతారు. ఇది కనినాలి ఘాట్ నుండి సుమారు 4 కిలోమీటర్ల దూరం ఉంటుంది. రోడ్డు రవాణా సదుపాయం లేనందున, స్థానిక ప్రజలు నదిని దాటడానికి కనినాలి తలాచువా ఘాట్ల వద్ద ప్యాసింజర్ ఫెర్రీలపై ఆధారపడుతారు. ఇలా ఏడు కిలోమీటర్లు ప్రయాణించాలి. ప్రస్తుతం, ప్రయాణీకుల వాహనాలు భద్రత లేకుండానే ప్రైవేట్ బోట్ల ద్వారా వెళ్తున్నాయి. రోజూ లాంచీల్లో ప్రయాణించడానికి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ అత్యాధునిక మౌలిక సదుపాయాలతో ప్రయాణీకుల వాహనాల భద్రతను మెరుగుపరుస్తులను పెరుగుతాయి. చుట్టువక్కల ప్రాంతాల సామాజిక-ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతాయి.

# కరోనా నుంచి కోలుకున్నసీఎస్ సోమేశ్ కుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 16: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ కరోనా నుంచి కోలుకున్నారు.. ఈ నెల 6వ తేదీన సీఎస్ కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది.. అప్పటి నుంచి ఆయన ఐసోలేషన్ లో చికిత్స చేయించుకున్నారు. నేడు మరోసారి ఆయన కరోనా పరీక్షలు చేయించుకోగా నెగిటివ్ వచ్చింది. దీంతో నేటి నుంచి అన్ని శాఖల ఉన్నతాధికారులతో సీఎస్ సమావేశం కానున్నారు. ముందుగా తెలంగాణలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో సీఎస్ సోమేష్ కుమార్ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. అన్ని జిల్లాలలో కరోనా టెస్టులు పెంచాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. అటు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కరోనా రోగుల కోసం బెడ్లు పెంచాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించడంతో పాటు భౌతికదూరం పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అటు వ్యాక్సినేషన్ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని అధికారులను సీఎస్ కోరారు. ఈ సమావేశంలో మెడికల్ హెల్త్ సెక్రటరీ రిజ్వీ,మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ డ్రగ్ కంట్రోలర్ డా.రమేష్ రెడ్డి, ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్ పాల్గొన్నారు.

# ఆరోగ్యకర ఆహార... అందరికీ రవాణా నగరాలు' పేరిట పోటీలకు శ్రీకారం

హైదరాబాద్, ఏప్రిల్ 15: కేంద్ర గృహనిర్మాణ-పట్టణ వ్యవహారాల శాఖ సహాయ (ఇన్‌చార్జి) మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి ఇవాళ "ఆరోగ్యకర ఆహార... అందరికీ రవాణా నగరాలు" పేరిట ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించే రెండు పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ దుర్గాశంకర్ మిశ్రా కూడా ఈ కార్యక్రమానికి హాజరు కాగా, సంయుక్త కార్యదర్శి శ్రీ కునాల్ కుమార్, 'ఆహార భద్రత-నాణ్యత ప్రమాణాల సంస్థ' (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ అరుణ్ సింఘాల్ సహా ఇతర కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారులు ప్రత్యక్ష సాదృశ మాధ్యమంద్వారా ఇందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆరోగ్యకర ఆహార నగరాలు' పోటీగురించి శ్రీ పూరి మాట్లాడుతూ- "ఆరోగ్యకర నగరాల పోటీ ప్రారంభించడం ద్వారా అత్యాధునిక నగరాలను ఆరోగ్యకర ఆహారపు అలవాట్ల వైపు నడిపించే కృషి ఫలించనుండటం ఎంతో గర్వించాల్సిన విషయం. పట్టణ ప్రజల్లో సరైన ఆహార ఎంపికకు అలవాటు పడేలా చేయడంద్వారా ఆరోగ్యకర, ఆనందభరిత దేశ నిర్మాణానికి ఈ ఉద్యమం దోహదపడుతుంది. అత్యాధునిక నగరాల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే సాగిన విశేష కృషికి ఇది మరింత తోడ్పాటునిస్తుంది" అని ఆయన చెప్పారు. ఇక 'అందరికీ రవాణా నగరాలు' పోటీని ప్రారంభిస్తూ- కోవిడ్-19 ఫలితంగా తీవ్రస్థాయిలో దెబ్బతిన్న రంగాల్లో రవాణా రంగం కూడా ఒకటి కావడంతో ప్రపంచమే స్తంభించిందని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ ప్రయాణ సంక్షోభం నుంచి నగరాలు బయటపడటంలో 'అందరికీ రవాణా డిజిటల్ ఆవిష్కరణల పోటీ' సహాయపడగలదని ఆయన చెప్పారు.

ఆహార సంబంధిత సమస్యలకు అత్యాధునిక పరిష్కారాల అమలుసహా సంస్థాగత, శారీరక, సామాజిక-ఆర్థిక మౌలిక సదుపాయాల మద్దతుతో ఆరోగ్యకర, సురక్షిత, సుస్థిర ఆహార వాతావరణ కల్పనకు తోడ్పడగల ప్రణాళిక రూపకల్పనలోనూ అత్యాధునిక నగరాలను ప్రోత్సహించడం ఈ 'ఆరోగ్యకర ఆహార నగరాల' పోటీ లక్ష్యం. అలాగే ప్రతి ఒక్కరికీ 'సురక్షిత.. సరసమైన.. సౌకర్యవంతమైన.. విశ్వసనీయ' ప్రజా రవాణా లభ్యత దిశగా డిజిటల్ ఆవిష్కరణలద్వారా పరిష్కారాలను చూపడమే 'డిజిటల్ ఆవిష్కరణల ద్వారా అందరికీ రవాణాపై పోటీ' లక్ష్యమని తెలిపారు. శ్రీ దుర్గాశంకర్ మిశ్రా మాట్లాడుతూ- 'డిజిటల్ ఆవిష్కరణల ద్వారా అందరికీ రవాణాపై పోటీ'ని ప్రారంభించడం గృహనిర్మాణ-పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖకు ఎంతో సంతోషం కలిగిస్తోందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న నగరాలు, అంకుర సంస్థలు పట్టణ ప్రాంతాల్లో రవాణారంగం డిజిటల్ దిశగా పరివర్తన చెందడంలో ఈ పోటీ మద్దతిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలకు ఆరోగ్యకర, సురక్షిత, పోషకాహారం అందించడం కోసం నగర ప్రణాళిక-అభివృద్ధి విభాగాలతో ఆహార వ్యవస్థల అనుసంధానంలో భారతదేశం మార్గదర్శక పాత్ర పోషించడానికి 'ఆరోగ్యకర ఆహార నగరాల' పోటీ అవకాశం కల్పిస్తుందన్నారు.

**ఆరోగ్యకర ఆహార నగరాల పోటీ**

సురక్షిత, ఆరోగ్యకర ఆహారాన్ని నిత్యం తీసుకోవడంపై దేశ ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆరోగ్య-కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ పరిధిలోని భారత ఆహార భద్రత-నాణ్యత ప్రమాణాల సంస్థ చేపట్టిన 'సమతుల ఆహార భారతం' ఉద్యమం ఇప్పటికే సత్ఫలితాలు సాధించింది. ఈ నేపథ్యంలో నేడు మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన 'ఎఫ్ఎస్ఎస్ఏఐ'తో సంయుక్తంగా 'ఆరోగ్యకర ఆహార నగరాల' పోటీ ప్రారంభించబడింది. సమతుల ఆహారం తీసుకోవడంపై పట్టణ ప్రజల్లో ప్రేరణ తేవడంద్వారా ఈ పోటీ వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతుందని 'ఎఫ్ఎస్ఎస్ఏఐ' ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ అరుణ్ సింఘాల్ చెప్పారు. ఆహారభద్రత, పరిశుభ్రత, పోషకాహారంపై సామాజిక-ప్రవర్తనాత్మక మార్పు తేవడంలో ఈ పోటీ ఒక వినూత్న ఉపకరణంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

'సమతుల ఆహార భారతం' ఉద్యమం కింద వివిధ కార్యక్రమాలు చేపట్టడం, ముమ్మరం చేయడంలో ఆయా నగరాలు చేస్తున్న కృషిని గుర్తించడం కోసం ఆరోగ్యకర ఆహార నగరాల పోటీ' రూపొందించబడింది. ఇది అత్యాధునిక నగరాల భాగస్వామ్యంతో చేపట్టిన ఒక విశిష్టమైన పోటీ. సరైన ఆహార తయారీ పద్ధతులు, అలవాట్లతో కూడిన వాతావరణాన్ని సృష్టించడంతోపాటు ఆహార భద్రత, నియంత్రణ పర్యావరణ వ్యవస్థలను ఇది బలోపేతం చేస్తుంది. అలాగే వినియోగదారులలో అవగాహన పెంచి, ప్రధాన భారతీయ నగరాల్లో మెరుగైన ఆహార ఎంపిక దిశగా వారిని ప్రోత్సహిస్తుంది. తద్వారా ఇతర నగరాలు వాటిని అనుసరించేలా ప్రేరణనిస్తుంది. అన్ని అత్యాధునిక నగరాలతోపాటు ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల రాజధాని నగరాలు సహా 5 లక్షల జనాభా దాటిన నగరాలు కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చు. ఈ పోటీ తొలిదశ ముగిసే సమయానికి అత్యుత్తమంగా నిలిచిన 11 నగరాలు ఎంపిక చేసి, అవి రూపొందించిన ప్రణాళికలను మరింత లోతుగా అమలు చేయడం కోసం గడువు పొడిగించబడుతుంది. పోటీకి సంబంధించిన వివరాలను ప్తబిబిజాబ://వజీబితీతిణష్తబితినిటతిజీ.ఐనీల.తిని/వజీబిబఎజీతీబిఇతిబిఎ) వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**అందరికీ ప్రజా రవాణా పోటీ**

సామాజిక శ్రేయస్సు, అనధికార రవాణా సేవల సంపూర్ణ పునర్నవీకరణ, వినియోగదారుల అనుభవం మెరుగు దిశగా డిజిటల్ ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తూ ప్రజా రవాణాలో పెట్టుబడులపై భారతీయ నగరాలకు ఇదొక సువర్ణావకాశం. 'అందరికీ ప్రజారవాణా పోటీ'ని కేంద్ర గృహనిర్మాణ-పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఐటీడీపీ సహకారంతో ప్రారంభించింది. పౌరులందరి అవసరాలు తీర్చేవిధంగా ప్రజా రవాణాను మెరుగుపరిచే పరిష్కారాల అన్వేషణలో నగరాలు, పౌర సమాజాలు, అంకుర సంస్థలను ఒకే వేదికపైకి తేవడమే ఈ పోటీ లక్ష్యం.

ఈ పోటీలో పౌరులదే కీలక పాత్ర... రవాణాకు సంబంధించి పరిష్కరాన్వేషణకు వీలైన సమస్యలను వారు చక్కగా నిర్వచించగలరు. దాంతోపాటు తమ అవసరాలకు తగినట్లుగా పరిష్కారాలను మెరుగుపరచడంలో అంకుర సంస్థలకు, నగరపాలికలకు తోడ్పడగలరు. ఈ పోటీ తొలిదశలో ప్రధానంగా డిజిటల్ ఆవిష్కరణలపై దృష్టి సారించబడుతుంది. వివిధ పరిష్కారాలను రూపొందించి పరీక్షించడంలో నగరాలు, అంకుర సంస్థలకు మార్గనిర్దేశం చేయబడుతుంది. ఈ అనుభవాల ఆధారంగా వాటి స్థాయిని పెంచి ప్రజా రవాణాపై ప్రజల్లో నమ్మకాన్ని ఇనుమడింపజేసి, ఆ వాహనాల్లో ప్రయాణించడాన్ని ముమ్మరం చేస్తుంది. ఈ పరిష్కారాలు సురక్షిత.. సౌకర్యవంతమైన... అందుబాటు ధరతో కూడిన అధికారిక, అనధికారిక ప్రజా రవాణాను అందరికీ చేరువ చేస్తాయి. అన్ని అత్యాధునిక నగరాలతోపాటు ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల రాజధాని నగరాలు సహా 5 లక్షల జనాభా దాటిన నగరాలు కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చు.

**మూడు దశల్లో పోటీ నిర్వహణ**

డిజిటల్ ఆవిష్కరణల ద్వారా అందరికీ రవాణాపై పోటీ'లో మూడు దశలుంటాయి:

1వ దశ: సమస్యల గుర్తింపు: పౌరులు, ప్రజా రవాణారంగం పదేపదే ఎదుర్కొంటున్న కీలక సమస్యలను స్వచ్ఛంద సంస్థల తోడ్పాటుతో నగరాలు గుర్తిస్తాయి.

2వ దశ: పరిష్కారాల సృష్టి: నగరాలు, స్వచ్ఛంద సంస్థల అందించే సమాచారం ఆధారంగా ప్రజా రవాణా మెరుగుకు అంకుర సంస్థలు నమూనా పరిష్కారాలను రూపొందిస్తాయి.

3వ దశ: ప్రయోగాత్మక పరీక్ష: భారీ స్థాయిలో ప్రయోగ పరీక్షలు నిర్వహణలో అంకుర సంస్థలను నగరాలు నియోగిస్తాయి. తద్వారా పౌరులనుంచి అందే సమాచారం ఆధారంగా పరిష్కారాలను మరింత మెరుగుపరుస్తాయి. ఈ పోటీలో భాగంగా నగరాలు తమ పరిధిలో 'అందరికీ రవాణా కార్యాచరణ బృందాల' (టీటీఎఫ్)ను ఏర్పాటు చేస్తాయి. వీటిలో కీలక భాగస్వాములు... ఉదా? పురపాలక సంస్థ, స్మార్ట్ సిటీ ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్పీవీ), సిటీబస్సుల నిర్వాహకులు, నగర-శివారు రైళ్లు, ప్రాంతీయ రవాణా కార్యాలయం, ట్రాఫిక్ పోలీసులు, రోడ్ల నిర్వహణ సంస్థలు, మధ్యంతర ప్రజా రవాణా (ఐపీటీ) సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సుస్థిర రవాణా రంగంలో పనిచేస్తున్న విద్యాసంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. మరిన్ని వివరాల కోసం లిలిలి.బితీజీనిబజూనీతీబి4జీశ్రీశ్రీ.తినిను చూడవచ్చు,

అత్యాధునిక నగరాల కార్యక్రమంపై తాజా సమాచారం

అత్యాధునిక నగరాల కార్యక్రమం (ఎస్‌సీఎం) గడచిన ఏడాది కాలంలో వివిధ కార్యకలాపాల అమలును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పథకాల సత్వరం ప్రారంభం-పూర్తిపై ప్రధానంగా దృష్టా సారించింది.

## అభివృద్ధిలో దూసుకుపోతోన్న సింగరేణి..




ఆదిలాబాద్, ఏప్రిల్ 16:సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అన్ని ప్రభుత్వరంగ సంస్థల కంటే ముందుగా అభివృద్ధి చెందుతూ దేశంలో రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకువస్తుందని ఏరియా జీఎం ఎం.సురేష్ పేర్కొన్నారు. ఎస్ఆర్‌పి-3, 3ఏ, ఎస్ఆర్‌పి-1 ఇంక్లైన్ గనిలో 2021-22 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యాల గురించి ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సీఅండ్ఎండి ఎన్.శ్రీధర్‌దిశానిర్దేశంలో సంస్థ అభివృద్ధి చెందుతూ లక్ష్యాలను సాధిస్తుందని అన్నారు. ఏరియా వార్షిక లక్ష్యం, ఎస్ఆర్‌పి-3, 3ఏ, ఎస్ఆర్‌పి-1 ఇంక్లైన్ గని వార్షిక లక్ష్యాలను ప్రతీఒక్క ఉద్యోగికి తెలియజేసేందుకే ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని, శ్రీరాంపూర్ ఉత్పత్తి లక్ష్యం 65 లక్షల టన్నులని, ఎస్ఆర్‌పి-3, 3ఏ గని వార్షిక లక్ష్యం 2.80లక్షల టన్నులని, ప్రతీ రోజు 921 టన్నులు, ఎస్ఆర్‌పి-1 ఇంక్లైన్ వార్షిక లక్ష్యం 1.50లక్షల టన్నులని, ప్రతీ రోజు 493 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆయన సూచించారు. ఉత్పత్తి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకెఎస్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్ఓటూ జీఎం కె.హెచ్.ఎన్.గుప్త, ఎస్ఆర్‌పి గ్రూప్ ఏజెంట్ విజయ భాస్కర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ కుమార్, ఎస్ఆర్‌పి-1, ఎస్ఆర్‌పి-3 గని మేనేజర్లు అజయ్‌కుమార్, రవికుమార్, డీజీఎం ఐఈ చిరంజీవులు, డీజీఎం క్వాలిటీ నూక రమేష్, ఫిట్ సెక్రటరి వై.తిరుపతి, ఆర్.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలను రద్దు ? గ్రేడింగ్ ఆధారంగా ప్రమోట్

హైదరాబాద్, ఏప్రిల్ 16:తెలంగాణలో రోజురోజుకూ కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలను రద్దు చేసింది. అలాగే ఇంటర్ పరీక్షలను వాయిదా వేసింది. కరోనా వ్యాప్తిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.కాగా, రాష్ట్రంలో దాదాపు 5.35 లక్షల మంది పదో తరగతి విద్యార్థులు ఉండగా.. వీరందరినీ కూడా గ్రేడింగ్ ఆధారం పైతరగతులకు ప్రమోట్ చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యాశాఖ సీఎం కేసీఆర్‌కు పంపగా.. ఆ ఫైల్‌పై ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేశారు. కాగా, ఇప్పటికే కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో విద్యాసంస్థలను మూసివేసిన సంగతి విదితమే. అటు ఇంటర్ ప్రాక్టికల్స్ మే 29 నుంచి జూన్ 7 వరకు ఉంటాయని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇదిలా ఉంటే ఇంటర్ పరీక్షల నిర్వహణపై కూడా రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకోనుంది

## లోటస్‌పాండ్‌లో కొనసాగుతున్న షర్మిల దీక్ష




హైదరాబాద్, ఏప్రిల్ 16: ఉద్యోగాల భర్తీ కి నోటి?కేషన్లు విడుదల చేయాలని కోరుతూ వైఎస్ షర్మిల చేపట్టిన దీక్ష రెండో రోజుకి చేరింది తనకు గాయం కావడంతో పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండానే దీక్ష చేస్తానన్నారు. తనను పోలీసులు గాయపరిచారని, మరోసారి చేయిపడితే ఊరుకోబోనని షర్మిల వార్నింగ్ ఇచ్చారు. చిరిగిన బట్టలుతోనేఆ తర్వాత షర్మిల లోటస్‌పాండ్‌లో దీక్ష కొనసాగిస్తున్నారు. కాగా షర్మిల దీక్ష కు ఆమె తల్లి విజయమ్మ సంఘీభావం తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం షర్మిల నిలబడిందని, షర్మిల పోరాటం కొనసాగుతుందని వైఎస్ విజయలక్ష్మి చెప్పారు. శాంతియుతంగా దీక్ష చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేశారని మండిపడ్డారు. పోలీసులు హింసాయుతంగా ప్రవర్తిస్తే ఆందోళనలు ఉధృతమవుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని విజయలక్ష్మి తెలిపారు

## 5, 27 డివిజన్ల అభివృద్ధే ఎంఐఎం లక్ష్యం
### -మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి):5, 27 డివిజన్ల ను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ఎంఐఎం పార్టీ లక్ష్యమని మాజీ డిప్యూటీ మేయర్, ఎంఐఎం నేత మహమ్మద్ అబ్బాస్ సమి అన్నారు. శుక్రవారం

5వ డివిజన్ పరిధిలోని రూ.5లక్షల పైపు లైన్, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు కార్పొరేటర్ జహెరా బానుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా అబ్బాస్ సమి మాట్లాడుతూ 5వ డివిజన్ అభివృద్ధి పనుల కోసం 20 లక్షల నిధులను మంజూరు చేయించినట్లు వెల్లడించారు. ఈ రెండు డివిజన్లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఈ నిధులు మంజూరు అయ్యాయన్నారు. కరోనా లాక్డౌన్ కారణంతో అభివృద్ధి పనులు జరగడం ఆలస్యమైందన్నారు. అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎంఐఎం కార్పొరేటర్లు ప్రజల మధ్య ఉండి పని చేస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కుట్రలు చేస్తున్నారని, వాటిని ప్రజలు పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు. డివిజన్ ప్రజలు పిలిచే ప్రతి పిలుపుకు సిద్ధంగా ఎవరు ఉంటారు అనే దానికి తాము చేస్తున్న అభివృద్ధి పనులే సాక్ష్యం గా చూడాలన్నారు. మా తుది శ్వాస వరకు హుస్సేనీ పుర అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నేతలు కాజమ్ అలీఖాన్, అజహర్ దబీర్, ఇబ్రహీం బాబా,ఎం ఏ మతిన్,ఇర్ఫాన్ ఆరిఫ్ దబీర్, రషీద్, అబ్దుల్లా, ఫారూఖ్, కరీం, అంజద్ ఖాన్, వాసిఫ్, ఆతిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆతిథ్యం మరియు పర్యాటక పరిశ్రమను బలోపేతం చేయడానికి ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీలతో పర్యాటక మంత్రిత్వ శాఖ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది

హైదరాబాద్, ఏప్రిల్ 15:కరోనా మహమ్మారి సంక్షోభ కాలంలో ఆతిథ్య మరియు పర్యాటక పరిశ్రమను బలోపేతం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగా పర్యాటక మంత్రిత్వ శాఖ 2021 ఏప్రిల్ 15న క్లియర్‌ట్రిప్ మరియు ఈజ్ మై ట్రిప్‌తో అవగాహన ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకుంది.

ఈ అవగాహన ఒప్పందం యొక్క ప్రాథమిక లక్ష్యం ఓటీఏ రంగంలో సాథి (సిస్టమ్ ఫర్ అసెస్‌మెంట్, అవేర్‌నెస్ & ట్రైనింగ్ ఫర్ హాస్పిటాలిటీ ఇండస్ట్రీ) పై స్వీయ ధ్రువీకరణ పొందిన వసతి యూనిట్లకు విస్తృతమైన దృశ్యరూపం అందించడం. తద్వారా సాథిపై రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి యూనిట్లను ప్రోత్సహించడం అలాగే కోవిడ్-19వ్యాప్తిని అరికట్టడానికి తగిన రక్షణలతో స్థానిక పర్యాటక పరిశ్రమను ప్రోత్సహించడం వంటి కారణాలతో ఈ ఎంఒయు ఇరు వర్గాలకు ప్రయోజనం కలిగిస్తుంది. స్థిరమైన పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి మరియు వసతి యూనిట్లపై మరింత సమాచారాన్ని సేకరించడం కూడా ఈ కార్యక్రమ లక్ష్యం. తద్వారా సురక్షితమైన సేవలను అందించడానికి అవకాశం లభిస్తుంది.



కార్యక్రమం శ్రీ రాకేశ్ కుమార్ వర్మ, జెఎస్, ఎంవోటీ; శ్రీ బి.బి. దాస్, డైరెక్టర్ (హెచ్ అండ్ ఆర్), ఎంవోటీ; క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసిఐ) నుండి డాక్టర్ వి రాజ్ & శ్రీ మోహిత్ సింగ్; ఈజ్ మై ట్రిప్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ విపిన్ షా మరియు క్లియర్‌ట్రిప్ ప్రైవేట్ లిమిటెడ్ బిజినెస్ హెడ్ శ్రీ శ్రీరామ్ వి పాల్గొన్నారు.

పర్యాటక మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీలతో అవగాహన ఒప్పందం ద్వారా ఆయా ప్రాంతాలలో పర్యాటక రంగంలో వ్యూహాత్మక మరియు సాంకేతిక సహకారాన్ని ప్రోత్సహించడం మరియు అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తాయి. ఆతిథ్య మరియు పర్యాటక పరిశ్రమను బలోపేతం చేయడానికి ఇటువంటి అవగాహన ఒప్పందాలు మరిన్ని జరుగుతాయని భావిస్తున్నారు.

## వలస కూలీలు, కార్మికుల స్థితిగతులపై అఖిలభారత సర్వేకి 3రోజుల ఆన్‌లైన్ శిక్షణ!

హైదరాబాద్, ఏప్రిల్ 15:దేశంలోని వలసకూలీల, కార్మికుల స్థితిగతులపై రెండు సర్వేలను చేపట్టిన కేంద్ర కార్మిక సంక్షేమ శాఖ, సదరు సర్వేల తొలిదశ క్షేత్రస్థాయి పనులను ఇప్పటికే ప్రారంభించింది. ఉపాధిపై వివిధ సంస్థల ప్రాతిపదికగా ఆలిండియా క్వార్టర్లీ ఎస్టాబ్లిష్మెంట్ బేస్డ్ ఎంప్లాయిమెంట్ సర్వే (ఎ.క్యు.ఇ.ఇ.ఎస్.) పేరిట త్రైమాసిక సర్వేని, వలసకూలీలపై అఖిలభారత సర్వేని కేంద్ర కార్మిక శాఖ చేపట్టింది. ఈ రెండు సర్వేలకు సంబంధించిన తొలిదశ క్షేత్రస్థాయి పనులకు ఈ ఏడాది ఏప్రిల్ ఒకటిన శ్రీకారం చుట్టారు.

కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ అనుబంధించిన కార్మిక సంస్థ ఆధ్వర్యంలో అఖిలభారత స్థాయిలో జరుగుతున్న ఈ సర్వేలకు బ్రాడ్.కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బెసిల్-బి.ఇ.ఎస్.ఐ.ఎల్.) ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ సహకారాన్ని, మానవ వనరుల సంబంధాలను అందజేస్తోంది. ఈ సర్వేల్లో భాగంగా టాబ్లెట్లు వాడకం, కంప్యూటర్ల సహాయంతో వ్యక్తిగత ఇంటర్వ్యూలను చేపట్టేందుకు భారీ సంఖ్యలో క్షేత్రస్థాయి ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు అవసరం. ఎన్యూమరేటర్లను, సూపర్వైజర్లను దేశం నలుమూలలనుంచి నియమించుకుంటారు. సర్వేలు మరింత సమర్థంగా, సజావుగా, విజయవంతంగా సాగేందుకు వీలుగా ఈ సూపర్వైజర్లకు, సర్వే క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం చాలా అవసరం.

దేశంలో కోవిడ్-19 మహమ్మారి వైరస్ వ్యాప్తి నేపథ్యంలో, ఈ సర్వేలకోసం ఆన్ లైన్ ద్వారా మూడు రోజుల సర్వేని కార్మిక సంస్థ నిర్వహించింది. రెండు అఖిల భారత స్థాయి సర్వేలకోసం వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 900మందికి పైగా క్షేత్రస్థాయి సూపర్వైజర్లకు, ఎన్యూమరేటర్లకు ఈ నెల 13నుంచి 15వ తేదీవరకూ ఆన్ లైన్ ద్వారా శిక్షణ అందించారు.

ఈ శిక్షణా కార్యక్రమాన్ని కేంద్ర కార్మిక సంస్థ డైరెక్టర్ జనరల్ డి.పి.ఎస్. నెగీ ఈ నెల 13వ తేదీన ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి కార్మిక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ హర్ దీప్ సింగ్ చోప్రా, కార్మిక సంస్థ సీనియర్ అధికారులు, పలువురు పాఠ్యాంశ నిపుణులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా నెగీ మాట్లాడుతూ, దేశంలోని కార్మికుల ప్రయోజనాలే లక్ష్యంగా భారత ప్రభుత్వం రూపొందించే విధానాలకోసం ఈ సర్వేలు అత్యంత ఆవశ్యకమని వివరించారు. దేశంలోని కార్మికుల స్థితిగతుల మెరుగుదలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి గురించి, వారికోసం విధానాల రూపకల్పనకు కావలసిన సమాచార ఆవశ్యతకను గురించి ఆయన ముఖ్యంగా ప్రస్తావించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో ఆయన ముచ్చటిస్తూ, సర్వేల్లో పాల్గొనే క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఆవశ్యతను గురించి వివరించారు. మొత్తం శిక్షణా కార్యక్రమాన్ని రెండు భాగాలుగా విభజించారు. ఒక్కో భాగానికి ఒకటిన్నర రోజు చొప్పున వ్యవధిని కేటాయించారు. తొలి భాగంగా, వలసకూలీలపై అఖిల భారత సర్వే గురించిన శిక్షణను ఈ నెల 13వ తేదీనుంచి, 14 తేదీ మధ్యాహ్నం వరకూ అందించారు. ఇక సంస్థల ప్రాతిపదిన జరిపే అఖిలభారత త్రైమాసిక సర్వేపై శిక్షణను ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నంనుంచి 15వ తేదీ సాయంత్రం వరకూ అందించారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపరంగా అందుబాటులో ఉన్న అధునాతనమైన ఉపకరణాల వినియోగంతో వీడియో కాన్ఫరెన్సింగ్ పద్ధతిలో ఈ ఆన్ లైన్ శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణకు హాజరయ్యేందుకు 900మందికిపైగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు వీడియో కాన్ఫరెన్సింగ్ లింక్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఎంపిక చేసిన వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు కూడా ఈ శిక్షణలో పాల్గొన్నారు. అనుభవశాలులైన శిక్షకులు, సబ్జెక్ట్ నిపుణులు, కార్మిక సంస్థ సీనియర్ అధికారులు ఈ సందర్భంగా శిక్షణ అందించారు.

వలసకూలీలపై అఖిల భారత సర్వేకోసం, అమితాబ్ పాండా, దీపక్ కుమార్, కుమారి ఆయూషీ మిశ్రా, కుమారి శ్రేయా దీక్షిత్ లు శిక్షకులుగా వ్యవహరించారు.

సంస్థల ప్రాతిపదికన నిర్వహించే అఖిల భారత త్రైమాసిక సర్వేకి సంబందించి, రాకేశ్ కుమార్, గౌరవ్ భాటియా, మన్ ఇందర్ కుమార్, డాక్టర్ శ్వేతా జాలా శిక్షకులుగా వ్యవహరించారు.

అఖిల భారత సర్వేలను నిర్వహించే కార్మిక సంస్థ, సర్వేల ఉద్దేశాలు, సర్వే చేపట్టే పద్ధతులు, విధానాలు, సర్వేల నిర్వహణలో వారి పాత్ర, బాధ్యతలు, సర్వేకి సంబంధించిన భాగస్వామ్య వర్గాలు, సర్వేలో వినియోగించే నిర్వచనాలు




తదితర అంశాలపై సర్వే భాగస్వాములకు అవగాహన కల్పించడంపైనే ఈ శిక్షణలో ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించారు. సర్వేలో జాబితా షెడ్యూల్.ను భర్తీ చేయడం, చిన్న గ్రామాలవారీగా గ్రూపులను ఏర్పాటు చేయడం తదితర అంశాలను గురించి కూడా శిక్షకులు ఈ కార్యక్రమంలో వివరించారు.

ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం పూర్తిగా విజయవంతమైంది. మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో 900మందికి పైగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయి సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. శిక్షణ చివరి రోజున కార్మిక సంస్థ డైరెక్టర్ జనరల్ ముగింపు ప్రసంగం చేశారు.

ఆన్ లైన్ ద్వారా శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు రానున్న కొద్దిరోజుల్లోనే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పనులను ప్రారంభిస్తారు. త్రైమాసిక ఎంప్లాయిమెంట్ సర్వేకి సంబంధించిన తొలి నివేదిక ఈ ఏడాది జూలైలో, వలసకూలీలపై సర్వే తొలి నివేదిక ఈ ఏడాది నవంబరు నెలలో వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

వలస కూలీలపై అఖిల భారత సర్వేలో దేశంలోని వలస కూలీల స్థితిగతులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తారు. వలసకూలీల జనాభా, సామాజక ఆర్థిక అంశాలు, కోవిడ్ నేపథ్యంలో వారి పరిస్థితి తదితర అంశాలపై కూడా ఈ సర్వేలో సమాచారం సేకరిస్తారు. వలసకూలీలపై కోవిడ్-19 వైరస్ వ్యాప్తి ప్రభావాన్ని గురించి అవగాహనకు ఈ సర్వే దోహదపడుతుంది. దీనితో, వలస కూలీలపై వాస్తవ పరిస్థితుల ప్రాతిపదికగా ప్రభుత్వం విదానాలను రూపకల్పన చేసేందుకు వీలు కలుగుతుంది. దేశ వ్యాప్తంగా ఉన్న వలస కూలీలపై కోవిడ్ వైరస్ వ్యాప్తి ప్రభావాన్ని తెలుసుకునేందుకు కూడా ఈ సర్వే ద్వారా వీలవుతుంది.

ఇక వివిధ సంస్థల ప్రాతిపదికన అఖిల భారత స్థాయిలో జరిగే త్రైమాసిక సర్వేలో భాగంగా త్రైమాసిక ప్రాతిపదికన కార్మికుల పరిస్థితులపై సమాచారాన్ని ఆయా సంస్థలనుంచి నేరుగా సేకరిస్తారు. అందుకే దీనిని సంస్థల ప్రాతిపదికన చేపట్టే సర్వేగా రూపొందించారు. కార్మిక సంబంధమైన మార్కెట్ స్థితిగతులు, డిమాండ్ ప్రాతిపదికన అంచనాలు సంబంధిత సమాచారాన్ని ఈ సర్వేద్వారా సేకరిస్తారు.ఈ సర్వేని రెండు విభాగాలుగా నిర్వహిస్తారు. ఒకటేమో త్రైమాసిక ప్రాతిపదికన ఉపాధిపై నిర్వహించే సర్వే, మరొకటేమో ఏరియా ఫ్రేమ్ ఎస్టాబ్లిష్మెంట్ సర్వే...

త్రైమాసిక ప్రాతిపదికన ఉపాధిపై జరిపే సర్వే ద్వారా,.. పదిమంది అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులను, కార్మికులను నియమించుకునే సంస్థలకు సంబంధించిన ఉపాధి అంచనాలను సేకరిస్తారు. ఏరియా ఫ్రేమ్ సర్వే మాత్రం, కార్మిక సంక్షేమ విధాన రూపకల్పనకు అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది. 9మంది అంతకంటే తక్కువ మంది కార్మికులను నియమించుకునే సంస్థలకు ఉపాధి అంచనాల సమాచారాన్ని ఈ సర్వే అందిస్తుంది.

## భారతి బ్యాక్డ్ వన్వెబ్ కజకిస్తాన్ డెవలప్మెంట్ పార్ట్‌నర్‌షిప్, దేశంలో కనెక్టివిటీ కోసం




హైదరాబాద్, ఏప్రిల్ 16: సునీల్ భారతి మిట్టల్ కజకిస్తాన్‌ను సందర్శించి ప్రధానమంత్రి అస్కర్ మామిన్‌ను కలవడానికి వన్‌వెబ్ యొక్క కొత్త కజకిస్తాన్ ఆధారిత వాణిజ్య అనుబంధ సంస్థ యొక్క అధికారిక విలీనాన్ని స్వీకరించడానికి యూరి గగారిన్ యొక్క మొదటి భూమి కక్ష్య యొక్క 60 వ వార్షికోత్సవాన్ని గుర్తుచేస్తుంది జూన్ 2021 కోసం మొదటి కజకిస్తాన్ నెట్‌వర్క్ ప్రదర్శనలను నిర్వహించనుంది. - డిజిటల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ ఏరోస్పేస్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ యొక్క అనుబంధ సంస్థలతో అవగాహన ఒప్పందం (ఎంఓయు) కు సంతకం చేసినట్లు స్పేస్ నుండి శక్తినిచ్చే గ్లోబల్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ అయిన వన్వెబ్‌కు భారతి గ్రూప్ మద్దతు ఇచ్చింది: జాతీయ ఉపగ్రహ ఆపరేటర్ రిపబ్లికన్ సెంటర్ ఆఫ్ స్పేస్ కమ్యూనికేషన్స్ జెఎస్సి, నేషనల్ కంపెనీ కజకిస్తాన్ ఘరీష్ సపారి అంతరిక్ష నౌక భాగాల సరఫరాదారు గలం ఎల్ఎల్పి. కజకిస్తాన్ తన ఆర్థిక వ్యవస్థను డిజిటలైజ్ చేయాలనే ఆశయానికి మద్దతుగా 2020 లో ప్రారంభమైన కజకిస్తాన్ ప్రభుత్వంతో వన్వెబ్ భాగస్వామ్యాన్ని అవగాహన ఒప్పందం అభివృద్ధి చేస్తుంది. దీనికి తోడు తాజా ఉపగ్రహ సమాచార సాంకేతిక పరిజ్ఞానాలకు మార్గదర్శకుడిగా మారింది. రిమోట్ కష్టసాధ్యమైన గ్రామీణ వర్గాలకు బ్రాడ్‌బ్యాండ్‌ను అందించడానికి వన్‌వెబ్ యొక్క తక్కువ జాప్యం, అధిక నిర్గమాంశ ఉపగ్రహ కనెక్టివిటీ ప్లాట్‌ఫారమ్, మధ్య ఆసియా దేశాలకు కనెక్టివిటీని అందించడానికి గ్రౌండ్ స్టేషన్‌ను నిర్మించడం సరఫరా స్థానికీకరణతో సహా అనేక సహకార రంగాలను ఈ అవగాహన ఒప్పందం కలిగి ఉంది. వన్వెబ్ యొక్క లో ఎర్త్ ఆర్బిట్ ఉపగ్రహాల కోసం గొలుసు. అదే సమయంలో, వన్వెబ్ ఇప్పుడు అస్తానా ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సెంటర్లో రిజిస్టర్ చేయబడిన వన్వెబ్ కజకిస్తాన్ లిమిటెడ్ కోసం దాని సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ను పొందింది. ఈ అనుబంధ సంస్థ దేశంలో లో ఎర్త్ ఆర్బిట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనకు దోహదపడుతుంది మరియు మొత్తం మధ్య ఆసియా అంతటా వన్వెబ్ యొక్క సేవలను అందించడానికి వీలు కల్పిస్తుంది. వన్వెబ్ ఎల్లప్పుడూ మార్కెట్ వారి కస్టమర్లను తెలిసిన స్థానిక టెలికాం ఆపరేటర్లతో భాగస్వాములు మరియు యురేషియా అంతటా వ్యాపారాలు, పాఠశాలలు, ఆసుపత్రులు పౌర సేవలతో సహా ప్రైవేట్ ప్రభుత్వ రంగానికి దాని కనెక్టివిటీ సేవలను పంపిణీ చేయడానికి ప్రయత్నిస్తుంది. వన్వెబ్ యొక్క ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మరియు భారతి ఎంటర్ప్రైజెస్ ఛైర్మన్, సునీల్ భారతి మిట్టల్ మరియు వన్వెబ్ సిఇఒ నీల్ మాస్టర్సన్ కజకిస్తాన్లో యూరి గగారిన్ యొక్క భూమి యొక్క మొదటి కక్ష్య యొక్క 60 వ వార్షికోత్సవం సందర్భంగా మరియు ప్రత్యేక వన్వెబ్ లాంచ్ మిషన్ ప్యాచ్తో జరుపుకుంటారు.

## ఈదురు గాలులతో నేలరాలిన మామిడి



ఆదిలాబాద్, ఏప్రిల్ 16:నియోజకవర్గంలోని నెన్నెల, తాండూరు తదితర మండలాల్లో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. దాంతో వందలాది ఎకరాల్లో మామిడి పంట నేలరాలింది. అంతేకాకుండా చిన్న చిన్న చెట్లు విరిగిపడటం జరిగింది. ఈ ఈదురుగాలుల వల్ల మామిడి రైతులకు తీరని నష్టం వాటిల్లింది.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్..



హైదరాబాద్, ఏప్రిల్ 15: మండలంలోని ఎదులాబాద్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఈ సందర్భంగా క్రీడాకారులకు వైఎస్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి క్రికెట్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ చంద్రబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల దృష్టి సారించాలని సూచించారు. తమకు నచ్చిన క్రీడలలో పాల్గొని రాణించినట్లయితే చెడు వ్యసనాల వైపు తమ దృష్టి వెళ్లకుండా ఉంటుందని,, అలాగే శరీరక దృఢత్వం కలిగి ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడలలో రాణించే క్రీడాకారులకు వైఎస్‌రెడ్డి ట్రస్టు ద్వారా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, ఎంపిటీసీ గట్టగళ్ల రవి, మర్పల్లిగూడ ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు ఆంజనేయులు, రాంచందర్, సురేష్, సొసైటీ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ సర్పంచ్ బట్టె శంకర్, మాజీ ఎంపిటీసీ మంకం రవి, టిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కందుల కుమార్, ప్రధాన కార్యదర్శి బైనగారి నాగరాజు, ఎస్సీసెల్ అధ్యక్షులు పెరమాళ్ల సుదర్శన్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు కొత్త బాలుయాదవ్, నాయకులు యుగేందర్‌గౌడ్, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా పరీక్షలు అందుబాటులో ఉండాలి : ఏపీ సీఎం

అమరావతి, ఏప్రిల్ 16: : కరోనా పరీక్షలు ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశిం చారు. కరోనా లక్షణాలు ఉన్న వారు వెంటనే ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించు కోవాలని ఆయన కోరారు.శుక్రవారం రాష్ట్రంలో కొవిడ్ నివారణ చర్యలు, టీకా పంపిణీపై కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు.కరోనా కట్టడికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 62 శాతం కరోనా కేసులు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో 38 శాతం ఉన్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.

మరణాలు మాత్రం గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా ఉన్నాయని తెలిపారు.

# రక్తస్రావ సంబంధ రుగ్మత హీమోఫీలియా..!

**(17 ఏప్రిల్ 'ప్రపంచ హీమోఫిలియా దినం' సందర్భంగా )**

రక్తస్రావానికి మరియు రక్తం గడ్డకట్టే (బ్లడ్ క్లాటింగ్) లోపానికి సంబంధించిన రుగ్మతగా 'హీమోఫిలియా'ను గుర్తిస్తారు. ప్రపంచవ్యాప్తంగా 5 లక్షల మంది హీమోఫిలియాతో బాధ పడుతున్నారని అంచనా. హీమోఫిలియా రుగ్మతతతో బాధ పడే వ్యక్తులకు కోవిడ్-19 వ్యాధి పెద్ద సమస్యగా మారింది. సమాజంలో హీమోఫిలియా మరియు ఇతర సంబంధిత వారసత్వ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏటా 17 ఏప్రిల్ రోజున 'ప్రపంచ హీమోఫిలియా దినం' నిర్వహిస్తారు. ప్రపంచ హీమోఫిలియా దినం-2021 నినాదంగా 'మార్పుకు అనుగుణంగా: నూతన సంవత్సరంలో సంరక్షణను కొనసాగించడం' అనే సారాంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది. 1969లో 'ప్రపంచ హీమోఫిలియా ఫెడరేషన్' సంస్థను స్థాపించిన 'ఫ్రాంక్ స్నాబెల్' పుట్టిన రోజు 17 ఏప్రిల్ సందర్భంగా ప్రపంచ హీమోఫిలియా దినాన్ని 1989 నుంచి పాటించుట ఆరంభమైంది. హీమోఫిలియా రుగ్మత చికిత్సలో రక్త మార్పిడి చేయడానికి ఆస్కారం ఉంటుంది. హీమోఫిలియా రుగ్మత ఉన్నట్లు చాలా మందికి తెలియదు. కాబట్టి దీని పట్ల అవగాహన, వైద్య చికిత్సలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుసుకొని ఉండడం మంచిది.

వైవిధ్యభరిత సమాజంలో కుటుంబాలు, పౌర సమాజం, సంరక్షకులు, ఫిజిషియన్స్ మరియు పరిశోధకులు అందరూ కరోనా కోరల్లో చిక్కడంతో హీమోఫిలియా రుగ్మతలతో పాటు ఇతర అనారోగ్యాలతో బాధ పడే రోగుల వైద్యం ప్రమాదంలో పడింది. హీమోఫిలియా రుగ్మతలకు కరోనా మహమ్మారి పెద్ద సవాలుగా నిలిచినా, 'అందరికీ వైద్యం' అనే సంకల్పంతో ముందుకు సాగడం జరుగుతున్నది. హీమోఫిలియా రుగ్మతతో బాధపడే వ్యక్తులకు చిన్న గాయం ఏర్పడినా రక్తం గడ్డకట్టడం మందగించి రక్తస్రావం కొనసాగి ప్రాణాపాయానికి దారి తీస్తుంది. రక్తం గడ్డకట్టే విధానాన్ని ఆధారంగా చేసుకొని హీమోఫిలియా రుగ్మత రెండు రకాలుగా ఉంటుంది. వీటినే హీమఫిలియా-ఏ మరియు హీమోఫిలియా-బి అని పిలుస్తారు. అధికంగా కనిపించే హీమోఫిలియా-ఏ రుగ్మత దాదాపు ప్రతి 5,000లలో ఒకరికి మరియు హీమోఫిలియా-బి రుగ్మత దాదాపు ప్రతి 20,000లలో ఒకరికి వస్తుందని గమనించారు. హీమోఫిలియా మరియు ఇతర రక్త సంబంధ వ్యాధులతో బాధ పడుతున్న 80 శాతం మందికి ఈ వ్యాధి ఉందని ఏమాత్రం తెలియదు.

అనువంశికంగా సంక్రమించే హీమోఫిలియా వల్ల వ్యక్తికి గాయం అయినపుడు వెంటనే రక్తం గడ్డకట్టడం జరుగదు. దీని ఫలితంగా చిన్న/పెద్ద గాయానికి రక్తస్రావం అధికంగా జరిగి, ప్రమాదకరమైన దుస్థితి వస్తుంది. కొన్ని సందర్భాలలో అంతర్గత రక్తస్రావ సందర్భంగా మెదడు మరియు కీళ్ళలో రక్తస్రావం జరిగి ప్రాణాలు కూడా పోవచ్చు. హీమోఫిలియా రుగ్మత అంటువ్యాధి కాదు. కొందరిలో హీమోఫిలియా వలన రక్తస్రావం వారాలుగా కొనసాగవచ్చు. కీళ్ళు మరియు కండరాల్లో రక్తస్రావం జరిగితే కీళ్ళ వాపు, కండరాల నొప్పి కనిపిస్తాయి. హీమోఫిలియా రుగ్మత అవగాహన నిమిత్తం లోగోలు, నినాదాలు, ఇతర కార్యక్రమాలు, కరపత్రాలు, ప్రచార సామాగ్రి, విద్యాలయాల్లో పోటీలు మరియు సామాజిక మాధ్యమాల్లో దృశ్య శ్రవణ ప్రచారాలు పెద్ద ఎత్తున నిర్వహించాలి. జన్యులోపాలతో అనువంశికంగా సంక్రమించే హీమోఫిలియాకు ఎలాంటి సరైన చికిత్స అందుబాటులో లేదు. దీనిని నివారించుట కూడా సాధ్యపడదు.

భారతదేశంలో దాదాపు 2 లక్షల హీమోఫిలియా రోగులు ఉన్నారని, వీరిలో 20,000 మంది మాత్రమే నమోదు చేయబడినారని తెలుస్తున్నది. ప్రతి లక్ష మందిలో నలుగురికి హీమోఫిలియా రుగ్మత కనిపిస్తున్నది. హీమోఫిలియా రుగ్మతను గుర్తించే పరీక్షలు ఏపిటిటి/పిటిలు ఉన్నాయి. రుగ్మత ఉందని తెలియని వారికి గాయాలు అయినపుడు అధిక రక్తస్రావం జరిగి ప్రమాదకరంగా మారుతున్నది. ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు హీమోఫిలియా రుగ్మత ఓ శాపంగా మారుతున్నది. హీమోఫిలియా ఉందని తెలియని కారణంగా అంతర్గత/బాహ్య గాయాలు తగిలినపుడు రక్తం గడ్డ కట్టకపోవడంలో అనేక తీవ్ర సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ప్రతి 5,000 మంది శిశువుల్లో ఒకరికి హీమోఫిలియా రుగ్మత ఉండవచ్చని అంచనా. తల్లిలో జన్యువులు మార్పు (మ్యుటేషన్) చెందడంతో పిల్లల్లోకి ఆ జన్యువులు చేరి, హీమోఫిలియా తల్లి నుంచి అనువంశికంగా శిశువుకు సంక్రమిస్తుంది. హీమోఫిలియా లాంటి నిశ్శబ్ద రుగ్మతను త్వరగా గుర్తించడం, తగు జాగ్రత్తలు తీసుకోవడం, అందరికీ అవగాహన కల్పించడం లాంటి చర్యలతో ప్రాణహానిని తప్పిద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# రాహుల్‌గాంధీ ఒక టూరిస్ట్ లీడర్: అమిత్ షా

కోల్‌కతా, ఏప్రిల్ 16:: పశ్చిమబెంగాల్‌లో అక్రమ చొరబాటుదార్లకు అడ్డుకట్ట వేయాల్సిందేనని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. అక్రమ చొరబాటుదార్లు యువకుల ఉపాధి అవకాశాలపైన, ఆర్థిక మూలాలపైన దెబ్బకొడుతున్నారని ఆయన మండిపడ్డారు. అక్రమ చొరబాటుదార్లను కట్టడి చేయకపోతే ప్రమాదం కేవలం బెంగాల్‌కు మాత్రమే కాదని, దేశానికే ప్రమాదమని షా హెచ్చరించారు.

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమిత్ షా శుక్రవారం తెహట్టాలో రోడ్ షో నిర్వహించారు. 70 ఏండ్లుగా ఇక్కడికి వచ్చి కొందరు శరణార్థి జీవితాలను గడుపుతున్నారని, వారికి పౌరసత్వం ఇవ్వడానికి తాము కృషి చేస్తున్నామని చెప్పారు. వారి కోసం రూ.100 కోట్ల ఫండ్‌ను ఏర్పాటు చేశామని, వారికి పౌరసత్వం కూడా ఇస్తామని ప్రకటించారు.

దేశంలో ఒక టూరిస్ట్ లీడర్ ఉన్నారంటూ రాహుల్ గాంధీని ఉద్దేశించి అమిత్ షా వ్యాఖ్యానించారు. 'దేశంలో ఒక టూరిస్ట్ నేత ఉన్నారు. ఎన్నికలకు సంబంధించిన చాలా దశలు ముగిసిపోయాయి. కానీ రాహుల్ గాంధీ ఎక్కడా కనిపించడం లేదు. కేవలం ఒకే ఒక ర్యాలీ నిర్వహించారు. బీజేపీ డీఎన్‌ఏ గురించి ఆయన ప్రశ్నించారు. మా డీఎన్‌ను గురించి మీరు అడగకండి. అభివృద్ధి, జాతీయత, ఆత్మనిర్భర భారత్‌తో కూడిన డీఎన్‌ఏ మాది' అని అమిత్ షా ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.

## కిష్టంపేట గ్రామంలో హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారి




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి): కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ అంబిరి కల్పనా నరేష్ ఆధ్వర్యంలో హైపో క్లోరైడ్ ద్రావణాన్ని పిచికారి చేశారు, కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ అవసరం ఉంటేనే బయటకు రావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు, ప్రతి ఒక్కరూ లాక్ డౌన్ పాటించే విధంగా చూసుకోవాలన్నారు, కరోనా కట్టడికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు,

## మృతురాలి కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కుల అందజేత



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 15 (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండల కేంద్రంలో శ్రీ దుర్గ గ్రామైక్య సంఘం లోని శ్రీ వినాయక స్వశక్తి సంఘంలోని ఆయాచితుల శిరీష రాణి స్త్రీనిధి లో 50 వేల రూపాయల రుణం తీసుకొని క్రమం తప్పకుండా స్త్రీ నిధి కి వాయిదాల ప్రకారం అప్పు చెల్లిస్తున్న క్రమంలో శిరీష రాణి అనారోగ్యంతో గత రెండు మాసాలకు క్రితం మృతి చెందగా శిరీష రాణి స్త్రీ నిధి నుండి లోన్ తీసుకున్నప్పుడు ఇన్సూరెన్స్ చేయడం జరిగింది కాబట్టి ఆమె మరణం తర్వాత 50 వేల రూపాయలు ఇన్సూరెన్స్ స్త్రీనిధి నుండి రాగా ఇట్టి రూపాయలు వారి ఇ ఇద్దరి కుమారుల ఆయా చితు ల ఆదిత్య, ఆయా చితుల యశ్వంత్ పేర్ల మీద డిపాజిట్ చేసి ఇట్టి చెక్కులను చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య చేతుల మీదగా గురువారం చిన్నారులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ నాయకులు సిరికొండ శ్రీనివాస్, పులి సత్యం కో ఆప్షన్ నెంబర్ బత్తుల కమలాకర్ ఏ పి ఎం రజిత,సి సి శ్రీనివాస్, స్త్రీ నిధి మేనేజర్ బాబు తదితరులు పాల్గొన్నారు,

## ఈ వేసవిలో Sony YAY! చిన్నారులకు అందిస్తోంది తారక్ మెహతా కా ఛోటా చష్మా




ముంబై, ఏప్రిల్ 16:: ఈ ఏప్రిల్ లో ఉండేందుకు ఒకే ఒక్క చోటు.... ానీనిఎ జంజ! ఆహ్వానిస్తోంది గోకుల్ ధామ్ సొసైటీని తన యానిమేటెడ్ ప్రపంచంలోకి....నూతన షో తారక్ మెహతా కా ఛోటా చష్మాతో. నవ్వులు పంచే ఈ వినోదాత్మక ప్యాకేజీ లో జెతాలాల్, బాపూజీ, దయా, టపు తదితరులు ఉన్నారు. గోకుల్ ధామ్ కుటుంబ సభ్యులు తమ అపరిమిత సాహసకార్యాలతో మీకు వినోదాన్ని అందించనున్నారు.

నూతన కథలతో, ఊహించని ట్విస్టులతో తారక్ మెహతా కా ఛోటా చష్మా (టీఎంకేటీసీ) ప్రపంచపు పాత్రలు ఈ షోలో దర్శనమివ్వనున్నాయి. మీకు వినోదం అందించేందుకు ఈ షో దయా ను సరికొత్త అవతారంలో దర్శనమిచ్చేలా చేస్తుంది. గతంలో ఆమె ఎన్నడూ పోషించని పాత్రలో. ఎగిరే రిక్షా తరహాలో స్టంట్లు, ఇంకా మరెన్నో ఇందులో చూడవచ్చు.

ఈ ఫ్యామిలీ నెం.1 యువ సభ్యుడు టపు, ఆయన సైన్యం సరికొత్త స్థాయి ప్రాంక్స్, మ్యాడ్ నెస్ లతో ఈ షో మిమ్మల్ని మునివేళ్లపై కూర్చొనేలా చేస్తుంది. బాపూజీ, జెతాలాల్ కామెడీ ద్వయం చేసే తప్పిదాలు, గొడవలు అన్నీ కూడా మీకు ఉత్కంఠ కలిగించేలా ఉంటాయి. తారక్ మెహతా కా ఛోటా చష్మా నూతన ప్రపంచం కామెడీ సరికొత్త ప్రపంచాన్ని సృష్టిస్తుంది. షో ప్రారంభానికి ముందుగా ానీనిఎ జంజ!ఈ షో టైటిల్ ట్రాక్ ను ఆవిష్కరించింది. నూతన ప్రపంచంలోని పాత్రల గురించి కాస్తంత తెలుసుకునేందుకు అది తోడ్పడుతుంది. ఉల్టా నుంచి ఛోటాగా మారడంలో కళ్లద్దాలు చేసే ప్రయాణంతో ఈ ట్రాక్ ప్రారంభమవుతుంది. గోకుల్ ధామ్ సొసైటీ వినోదాత్మక ప్లాన్ లను వెల్లడిస్తుంది. ఈ నూతన ప్రయాణం మిమ్మల్ని ఎంతగానో ఆనందింపజేస్తుంది. శ్రీ అసిత్ కుమార్ మోడీ రచించిన రూపొందించిన తారక్ మెహతా కా ఉల్టా చష్మా పాత్రల ఆధారంగా ఈ యానిమేటెడ్ పాత్రలు రూపుదిద్దుకున్నాయి.

## మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ కన్నుమూత..

హైదరాబాద్, ఏప్రిల్ 16:మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ (66) మృతి చెందారు. కొన్నాళ్లుగా జలుబు, జ్వరంతో బాధపడుతున్న ఆయన మూడురోజుల క్రితం హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు కరోనా సోకినట్లు నిర్ధారించి చికిత్స అందించారు. గురువారం రాత్రి ఆయనకు గుండె పోటు రావడంతో చికిత్స అందిస్తుండగానే రాత్రి 11 గంటలకు ఆయన కన్నుమూశారు. చందూలాల్‌కు భార్య శారద, కుమార్తె పద్మ, కుమారులు ధరమ్‌సింగ్, ప్రవీణ్ ఉన్నారు. చందూలాల్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా ములుగు మండలం.

చంద్రబాబు దిగ్భ్రాంతి..

మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ మృతిపట్ల టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ హయాంలో చందూలాల్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారని, గిరిజనుల అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చంద్రబాబు చెప్పారు

కేటీఆర్ సంతాపం

మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ మృతి పట్ల మంత్రి కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. చందూలాల్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. రాజకీయాల్లో అనేక హోదాల్లో సుదీర్ఘకాలం పాటు ప్రజలకు, ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధి కోసం అపూర్వమైన సేవలందించారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని, చందూలాల్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చెప్పారు. అలాగే మాజీ మంత్రి చందులాల్ మృతిపట్ల పలువురు జిల్లా నేతల సంతాపం తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి..



కరీంనగర్. ఏప్రిల్ 16 (నేటి నిజం ప్రతినిధి): పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌ల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే దాసరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పేద కుటుంబాల్లో ఆనందం నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికి ఓ పెద్ద కొడుకులా మారిన కేసీఆర్ ఎన్నో పథకాలతో ఆదుకుంటున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో పథకాలను అమలు చేస్తున్నారని, పుట్టిన పాప నుంచి కాటికి కాలు చాచే పండు ముసలి వరకు ఏదో ఒక పథకం ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో మరెన్నో సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నారని, రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలంతా ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. మండల వ్యాప్తంగా 88 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించగా ఇందులో కళ్యాణలక్ష్మి 77, షాదీముబారక్ ద్వారా 11 చెక్కులు అందించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునిత రమేశ్ గౌడ్, మార్కెట్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి, తహసీల్దార్ పాల్‌సింగ్‌తోపాటు మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెరాస నాయకులు పాల్గొన్నారు.

## కోవిడ్ వ్యాక్సిన్ వేసుకున్న ఎంపీ బూర వజ్రమ్మ



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 16 (నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వ ఆదేశాలు 45 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలనివేములవాడ మండల అర్బన్ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు సూచించారు .శుక్రవారం సిరిసిల్ల సినారె మందిర్ లో ఏర్పాటుచేసిన కోవి డ్ వ్యాక్సినేషన్ సెంటర్లో ఎంపీపీ బు?ర వజ్రమ్మ మొదటి విడత కొవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నారు..అనంతరం వజ్రమ్మ బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ అర్బన్ మండలంలో 45 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలని నాయకులకు , కార్యకర్తలకు సూచించారు . ప్రజలు బయటకు వెళ్లిన సమయంలో భౌతిక దూరం పాటిస్తూ మాస్కులు ధరిస్తూ సురక్షితంగా ఉండాలని కోరారు . మన ఆరోగ్యం మనబాధ్యత కరోన టీకా వేసుకుందాం కరోనాను జయిద్దాం అని అన్నారు

## ఏషియన్ పెయింట్స్ ఫర్నిషింగ్ ప్రపంచంలోకి ప్రవేశిస్తుంది



హైదరాబాద్, ఏప్రిల్ 16:2020లో మనందరినీ ఒత్తిడికి గురి చేసిన విషయం ఏమిటంటే, అది ఇంట్లో ఎక్కువ సమయం గడపడం. దీని అర్థం, ఎక్కువ మంది ప్రజలు తమ ఇళ్ల ఆకృతిని అప్‌గ్రేడ్ చేయాలని కలలు కన్నారు, వారు మామూలు కంటే ఎక్కువ సమయం ఇంట్లో నివసిస్తున్నారు. ఇంటి అలంకరణను త్వరగా మార్చడంలో హోమ్ ఫర్నిషింగ్ ఎల్లప్పుడూ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, నిలయ బ్రాండ్ క్రింద, డిజైనర్ గృహోపకరణాల యొక్క మొదటి శ్రేణిని ప్రారంభించటానికి మరియు ఈ విభాగంలో పెరుగుతున్న డిమాండ్‌ను గ్రహించి, ఏషియన్ పెయింట్స్ భారతదేశపు అత్యంత ప్రసిద్ధ డిజైనర్ సబ్యసాచితో తన సహకారాన్ని తిరిగి పుంజుకుంది.

తన మొట్టమొదటి గృహోపకరణ సేకరణ కోసం సబ్యసాచి యొక్క సృజనాత్మకత వివిధ అనుభవాలు - కోరమాండల్ తీరం నుండి నైపుణ్యంగా చిత్రించిన బట్టలు; పురాతన ప్రపంచం నుండి సేకరించిన ఎంబ్రాయిడరీలు; పాత ప్రపంచ కలకత్తా దాని ఫేడింగ్ లగ్జరీ మరియు ముర్షిదాబాద్ శకం నుండి సూక్ష్మ చిత్రకారుల సంప్రదాయాల నుండి వచ్చాయి.

ఫలితంగా అసాధారణమైన మరియు మరపురాని పరివర్తన యొక్క ప్రయాణం, థార్, మఖ్మల్, సూఫా, హజారిబాగ్ మరియు చౌక్ అనే ఐదు సున్నితమైన సేకరణల ద్వారా ప్రాణం పోసుకుంది.

గృహోపకరణ పరిశ్రమలో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి ఏషియన్ పెయింట్స్ ప్రముఖ ప్రీమియం ఫర్నిషింగ్ బ్రాండ్ ది ప్యూర్ కాన్సెప్ట్‌తో చేతులు కలిపింది.

చాన్యా కౌర్ మరియు దల్బీర్ సింగ్ చేత 2012 లో సహ-స్థాపించబడిన ది ప్యూర్ కాన్సెప్ట్ నాణ్యమైన మరియు సృజనాత్మకతతో అంతర్జాతీయంగా విజయవంతమైన బ్రాండ్‌గా పెంపొందించబడింది

. సహకారం ఫలితంగా, వారి రెండు బ్రాండ్లు - ప్యూర్ ఫైన్ ఫర్నిషింగ్ మరియు ది ప్యూర్ కాన్సెప్ట్, ఏషియన్ పెయింట్స్ నుండి అత్యంత ప్రియమైన రెండు బ్రాండ్లలో వరుసగా రాయల్ మరియు నిలయలతో కలిసి ముందుకు సాగడానికి రీబ్రాండ్ చేయబడ్డాయి.

ఈ సహకారంతో, ఏషియన్ పెయింట్స్ ఇప్పుడు ఈ శ్రేణుల పూర్తి అమ్మకాలు మరియు మార్కెటింగ్‌ను నిర్వహిస్తుంది, దానితో పాటు ప్యూర్ కాన్సెప్ట్ డిజైన్ మరియు ఉత్పత్తిపై దృష్టి పెడుతుంది.

## ఎంసెట్ ఇంటర్మీడియట్ వెయిటేజ్ మార్కులు రద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 16: కరోనా వ్యాప్తి నేపథ్యంలో ఎంసెట్ ర్యాంకుల ఖరారులో ఇంటర్మీడియట్ మార్కులకు ఇచ్చే 25 శాతం వెయిటేజీని ప్రభుత్వం రద్దు చేసింది. ప్రథమ సంవత్సర పరీక్షలను రద్దు చేయడం, ద్వితీయ సంవత్సర పరీక్షలను వాయిదా వేసిన నేపథ్యంలో ఎంసెట్ వెయిటేజీని కూడా రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఈసారి అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు ఎంసెట్ పరీక్షనే కీలకం కానుంది. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు ఎంసెట్ కమిటీ ర్యాంకులను కేటాయించనుంది. వాటి ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలను చేపట్టనుంది. గతేడాది ప్రథమ సంవత్సరంలో ఫెయిల్ అయిన 1,99,019 విద్యార్థుల్లో ఎంసెట్ రాసేవారు ఉంటారు. అయితే ఇపుడు వారిని ప్రథమ సంవత్సర సబ్జెక్టుల్లో ప్రమోట్ చేస్తున్నారు. ఎంసెట్ ర్యాంకుల ఖరారులో ఇంటర్మీడియట్ మార్కులకు 25 శాతం వెయిటేజీ ఇవ్వాలంటే ప్రథమ, ద్వితీయ సంవత్సర మార్కు లు ఉండాలి. మొదటి సంవత్సరంలో కొందరు విద్యార్థులను ప్రతిభ ఆధారంగా కాకుండా ప్రత్యేక పరిస్థితుల్లో కనీస మార్కులతో పాస్ చేస్తున్నందున ఎంసెట్‌లో ఇంటర్‌మార్కుల వెయిటేజీని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంతేకాదు వచ్చే ఏడాది కూడా ఇంటర్ మార్కులకు ఎంసెట్‌లో వెయిటేజీ ఉండదు. ప్రస్తుతం ప్రథమ సంవత్సర విద్యార్థులందరినీ ప్రమోట్ చేస్తున్నందున? వచ్చే ఏడాది వారు ద్వితీయ సంవత్సరానికి వస్తారు. దీంతో అప్పుడు కూడా ఎంసెట్ ర్యాంకుల ఖరారులో ఇంటర్మీడియట్ మార్కులకు వెయిటేజీ ఉండకపోవచ్చని అధికారులు పేర్కొంటున్నారు

## ప్రిన్స్ పైప్స్‌కు అనుకూలంగా ఉత్తర్వ్యులను అందజేసిన బాంబే హైకోర్టు

హైదరాబాద్, ఏప్రిల్ 16: తమ నమోదిత ట్రేడ్‌మార్క్ ప్రిన్స్‌ను పోలి ఉండునట్లుగా ఉత్పత్తులను తయారు చేస్తోన్న ప్లాటినమ్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్, విగర్ ప్లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు ధనంజయ్ బ్రాస్ ప్రొడక్ట్స్ పై తగిన చర్యలను తీసుకోవాలని కోరుతూ బాంబే హైకోర్టును సంప్రదించిన ప్రిన్స్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ లిమిటెడ్ ఏప్రిల్09,2021, ముంబై : బాంబే హై కోర్టు 10 మార్చి 2021 వ తేదీన మధ్యంతర ఉత్తర్వ్యును ప్రిన్స్ ప్లాటినమ్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్, విగర్ ప్లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు ధనంజయ్ బ్రాస్ ప్రొడక్ట్స్‌కు వ్యతిరేకంగా ప్రిన్స్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ లిమిటెడ్ దాఖలు చేసిన ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన వ్యాజ్యానికి అనుకూలంగా జారీచేసింది (10మార్చి 2021వ తేదీన బాంబే హైకోర్టు కోరమ్‌జస్టిస్ జీఎస్ పటేల్ కేస్ నెంబర్ 5290 ఆఫ్ 2021 కమర్షియల్ సూట్ నెంబర్ 5286 ఆఫ్ 2021కు అనుసరించి) జస్టిస్ జీఎస్ పటేల్ తన ఉత్తర్వ్యులలో ప్రిన్స్ ప్లాటినమ్ ట్రేడ్ మార్క్‌ను ప్రిన్స్ ప్లాటినమ్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్, విగర్ ప్లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు ధనంజయ్ బ్రాస్ ప్రొడక్ట్స్‌లు ఉపయోగించడంతో పాటుగా ప్రిన్స్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ లిమిటెడ్ నిర్మించిన గుడ్‌విల్, పరపతిని సొమ్ము చేసుకునే ప్రయత్నం చేశాయన్నారు.నిహార్ చద్దా, ఏవీపీ? స్ట్రాటజీ, ప్రిన్స్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ లిమిటెడ్ మాట్లాడుతూ "నకిలీలకు వ్యతిరేకంగా కఠినమైన చర్యలను ప్రిన్స్ పైప్స్ చేపట్టింది మరియు ఈ తరహా కేసులన్నింటిపై వేగవంతమైన, చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటుంది. ప్రిన్స్ పైప్స్ అసలు ప్రిన్స్ ప్లాటినమ్ పేరుతో ఎలాంటి ఉత్పత్తినీ తయారు చేయలేదు. ఇతర నకిలీ తయారుదారులు ప్రిన్స్ పైప్స్ బ్రాండ్‌ను మోసపూరిత ప్రయోజనాల కోసం వినియోగించుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా నిలుపుకుంటున్న ప్రిన్స్ పైప్స్ విశ్వసనీయత కాపాడుకోవడం కోసం పూర్తి చర్యలను తీసుకోవడం జరుగుతుంది'' అని అన్నారు. మార్కెట్‌లో విస్తరించిన గందరగోళం పోగొట్టడంతో పాటుగా మా పరపతికి నష్టం వాటిల్లకుండా మరియు మోసపూరిత ఉత్పత్తుల కారణంగా మా మార్కెట్ వాటాపై ఎలాంటి ప్రభావం పడకుండా ఉండేందుకు మా కంపెనీ బాంబే హైకోర్టును సంప్రదించి నకిలీ ఉత్పత్తుల విక్రయాలను నిలుపుదల చేయాల్సిందిగా కోరింది. ప్రిన్స్ మార్క్ 1966వ సంవత్సరం నుంచి రెగ్యులర్‌గా, విస్తృత శ్రేణిలో వినియోగిస్తున్నారు మరియు ఇది వాణిజ్య వర్గాలలో వైవిధ్యమైన పేరును, చక్కటి పరపతిని సొంతం చేసుకుంది అని ప్రిన్స్ పైప్స్ కౌన్సిల్ తమ అభ్యర్థనలో భాగంగా కోర్టులో తెలిపింది.న్యాయమూర్తి జీఎస్ పటేల్ , ప్రిన్స్ పైప్స్ వాదనలను అంగీకరించడంతో పాటుగా సామాన్య ప్రజానీకపు మదిలో గందరగోళం సృష్టించడానికి ప్రిన్స్ అనే పదం వినియోగిస్తున్నారని ఏకీభవించారు. ఇప్పటికే ప్రిన్స్ పైప్స్‌కు చెప్పుకోతగ్గ నష్టం వాటిల్లిందని కోర్టు భావించడంతో పాటుగా మరింతగా నష్టం వాటిల్లకుండా నిరోధించాల్సిన అవసరమూ ఉందని అభిప్రాయపడింది.మధ్యంతర ఉత్తర్వులు అందించడంతో పాటుగా బాంబే హైకోర్టు ప్రత్యేకంగా కోర్టు రిసీవర్‌ను సైతం నియమించింది. ఆయన గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్నటువంటి ప్రిన్స్ ప్లాటినమ్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్, విగర్ ప్లాస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు ధనంజయ్ బ్రాస్ ప్రొడక్ట్స్ ప్రాంగణాలను సందర్శించి ఉత్పత్తులను సీజ్ చేయనున్నారు. జామ్‌నగర్‌లోని స్థానిక వర్గాలు వెల్లడించే దాని ప్రకారం, జామ్‌నగర్‌లో భారీ స్థాయిలో నకిలీ ఉత్పత్తుల తయారీ జరుగుతుండటంతో పాటుగా నకిలీ ఉత్పత్తుల ప్యాకేజింగ్ సైతం పెద్ద ఎత్తున జరుగుతుంది. ఇప్పుడు వీటిని కోర్టు రిసీవర్ కోర్టు ఆదేశాల మేరకు నిర్వహించిన దాడిలో సీజ్ చేశారు. ప్రిన్స్ పైప్స్ తరపున కోర్టులో సీనియర్ న్యాయవాది డాక్టర్ వీరేంద్ర తుల్జాపుర్కర్ మరియు న్యాయవాది హిరేన్ కమోద్‌లు వాదనలను తమ న్యాయ సంస్థ ఇండస్ లా సహకారంతో వాదనలు చేశారు.

## మంత్రి వేముల సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరికలు



నిజామాబాద్, ఏప్రిల్ 16:: టీఆర్‌ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతున్నది. తాజాగా జిల్లాలోని బాల్కొండ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సీహెచ్ కిషన్, తోట గంగాధర్, భూమయ్య, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మధుతో పాటు రాహుల్, సతీష్, నర్సయ్య, పెండెం సత్యనారాయణ పలువురు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రైతు, పేదల సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు నచ్చి ఇవాళ బాల్కొండ మండలానికి చెందిన వివిధ పార్టీల సీనియర్ నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ బద్దం ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు తౌటి గంగాధర్, లింగా గౌడ్, డా.ప్రసాద్ పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com